విశాఖ ఉక్కు పరిరక్షణకు ఏఐఎస్ఎఫ్ బంద్‌ను బంద్ జయప్రదం చేయండి

అఖిల భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు

విశాలాంధ్ర-బొబ్బిలి : కేంద్రంలో మతోన్మాది బిజెపి ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చి కేంద్ర ప్రభుత్వ రంగంలో ఉన్న అనేక ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ శక్తులకు కారు చౌకగా అప్పగించడానికి కుట్రలు చేస్తున్నారని అందులో భాగంగానే రైల్వేలు, బిఎస్ఎన్ఎల్, పోస్టల్, ప్రభుత్వరంగ బ్యాంకులు, ప్రైవేట్ పరం చేస్తూ చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడు తున్నారని అఖిల భారత విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాలకు పెద్ద దిక్కుగా ఉన్న విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని , విశాఖ ఉక్కును పరిరక్షించే వరకు అఖిల భారత విద్యార్థి సమైక్య ఆందోళన కార్యక్రమాలు పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం ఎన్నో ఆందోళన కార్యక్రమాలు చేపట్టిన నిరాహార దీక్షలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని కేంద్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటుపరం నుండి పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటానికి నవంబర్ 8తో 1000 రోజులు అవుతున్న సందర్భంగా విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం, కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకైనవంబర్ 8న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని బొబ్బిలి పట్టణంలో ఉన్న పలు విద్యాసంస్థల్లో విశాఖ ఉక్కు పరిశ్రమల పరిరక్షణ కోసం సదస్సులను ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రవి కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సదస్సులకు ముఖ్యఅతిథిగా అఖిలభారత విద్యార్థి సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జాన్సన్ బాబు పాల్గొని మాట్లాడారు . విద్యార్థి, యువజన సంఘాలు తలపెట్టిన ఈ రాష్ట్ర స్థాయి విద్యాసంస్థల బంద్ లో ప్రతి ఒక్కరూ పాల్గొని బందు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనికోరారు. విశాఖ ఉక్కు పరిశ్రమ స్థాపన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అనేక ప్రజాసంఘాలు మేధావులు కార్మికులతో అనేక పోరాటాలు చేసి 32 మంది ప్రాణాలు బలిదానం కేసు సాధించుకున్న పరిశ్రమను నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ ఏ విధంగా ప్రైవేటు సంస్థలకు అమ్మకాలు చేస్తారని ప్రశ్నించారు. విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం రైతులు 23 వేల ఎకరాల భూము లను ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఇచ్చా రని అన్నారు. 4800 కోట్ల పెట్టుబడితో ప్రారంభమై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దాదాపు

54 వేల కోట్లు తిరిగి చెల్లించి 32 లక్షల టన్నుల నుంచి 74 లక్షల టన్నులకు సామర్థ్యాన్ని పెంచు కొని నేడు మూడు లక్షల కోట్లు విలువ చేసే ఆస్తులతో లక్షల మందికి ఉపాధిని కల్పిస్తున్న విశాఖ ఉక్కు ఆంధ్ర హక్కును పరిశ్రమను కార్పొరేట్ శక్తులకు సామ్రాజ్యవాదులకు ఆదానీ, అంబానీ శక్తులకు అప్పగించడానికి కుట్రలు చేస్తున్నారని విద్యార్థులు ప్రజలు మేధావులు కార్మికులు పెద్ద ఎత్తున మద్దతు తెలియజేయాలని కోరారు. విశాఖపట్నం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటుపరం చేసి కారు చౌకగా అదానీ అంబానీలకు కట్టబెట్టడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఈ బంద్ సందర్భంగా విద్యార్థి యువజనల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు, విద్యాసంస్థలు విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా కార్యదర్శి నాగభూషణం,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రవికుమార్ , హరి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్ల జెడ్‌పి ఛైర్మన్ హర్షం

విశాలాంధ్ర-విజయనగరం: రాష్ట్రంలో పనిచేస్తున్న అక్రిడేటెడ్ జర్నలిస్టులం దరికీ ఇళ్ల స్థలాలను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర మంత్రి మండలి కి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలోని లోపాలను ఎత్తి చూపి, దిశానిర్దేశం చేసే జర్నలిస్టులు, వ్యక్తిగతంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి, వారికి కూడా సొంత ఇంటి భాగ్యాన్ని కల్పించేందుకు నిర్ణయించడం అభినందనీయమని పేర్కొన్నారు. వివిధ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి, ప్రజాస్వామ్య మనుగడకు మూల స్థంభాలైన పాత్రికేయుల సంక్షేమానికి కూడా ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, జర్నలిస్టులకు ఈ సందర్భంగా జెడ్‌పి ఛైర్మన్ అభినందనలు తెలియజేశారు.

8న జరిగే స్పందనను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తెర్లాం: మండల అధికారులతో ఎంపీడీఓ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 8న జిల్లా కలెక్టర్ తెర్లాం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం విజయవంతం చేయడానికి ప్రతీ ఒక్క డిపార్ట్మెంట్ వారి ఖచ్చితమైన నివేదికలు అవసరం కావున ఇదివరలో ఏ సమస్య అయినా మన మండల పరిధిలో పరిష్కరించడం జరగని యెడల ఆ యొక్క సమగ్ర వివరములు కలెక్టర్ నిర్వహించు కార్యక్రమంలో తెలియజేయాలని, ప్రతీ డిపార్ట్మెంట్ వారి నివేదికలతో తప్పక హాజరు కావాలని సూచించారు.

నిరుపేద, చిరు వ్యాపారులకు ఎల్లప్పుడూ అండగా ఉంటా...

తోపుడు బండ్లు అందజేసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రోడ్డు పక్కన టిఫిన్, బజ్జీలు, కూల్ సోడాలు వంటివి అమ్ముకుంటు జీవనం సాగిస్తున్న నిరుపేద, చిరు వ్యాపారులకు వారి వ్యాపారం కొరకు శృంగవరపుకోట తెలుగుదేశం యువనేత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపక్రిష్ణ తన సొంత నిధులతో రూ.80 వేల విలువ చేసే నాలుగు తోపుడు బండ్లను శుక్రవారం అందజేసారు. ఎస్.కోట మండలంలోని ఎస్.కోట, మామిడిపల్లి, గౌరీపురం గ్రామాలకు చెందిన చిరు వ్యాపారులు కోనాడ ఈశ్వర రావు (కూల్ డ్రింక్స్ బండి), మండా భవాని (టిఫిన్ బండి), పెంటకోట శ్రీనివాస్ (టిఫిన్ బండి), మునగపాక పార్వతి(టిఫిన్ బండి) స్థానిక టీడీపీ నేతల చేతుల మీదుగా గొంప క్రిష్ణ తోపుడు బండ్లు అందజేసారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారులు మాట్లాడుతూ మా వ్యాపారానికి తోడ్పడే విధంగా తోపుడు బండ్లను అందజేసి మా కుటుంబాలకు అండగా నిలిచిన గొంప క్రిష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ మాట్లాడుతూ సమాజంలో నిరుపేద, బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటారన్నారు. మీకు ఎలాంటి కష్టం వచ్చినా నేను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లగుడు రవికుమార్, గొరపల్లి రాము, రాయవరపు చంద్రశేఖర్, రెడ్డి పైడిబాబు, గుమ్మడి భారతి, జుత్తాడ రామసత్యం, ఇప్పాక త్రివేణి, మాదిబోయిన మంగరాజు, ఆడారి ఉమా మహేశ్వ రరావు, గనివాడ సన్యాసి నాయుడు, కోరుకొండ శ్రీని వాస్ రావు, మండా త్రి నాథ్, సిరికి రమణ, సేనాపతి గణేష్, ఇందు కూరి శ్రీని రాజు నియోజకవర్గ తెలు గుదేశం పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలు మెడలో బంగారు గొలుసు చోరీ

విశాలాంధ్ర-జామి : ఇంటి నుంచి పాఠశాలకు వెళుతున్న సమయంలో ఓ ఉపాధ్యాయురాలు మెడలో నుంచి బంగారు గొలుసును చోరీ చేసిన సంఘటన శుక్రవారం ఉదయం జరిగింది . జామి మండలంలోని లొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలుగా పని చేస్తున్న కే .అరుణకుమారి ఎప్పటిలాగే పాఠశాలకు విజయనగరం నుంచి మోటార్ సైకిల్ పై లొట్లపల్లి వస్తుండగా అలమండ సంత సమీపంలోని రైల్వే స్టేషన్ జంక్షన్లో ఆమె వెనుక నుంచి పల్సర్ బైక్ పై మాస్కులు పెట్టుకొని వచ్చిన ఇద్దరు యువకులు ఆమె మెడలో నుంచి 2తులాల బంగారు గొలుసును తెంపివేశారు. వెంటనే ఆ యువకులు తమ బైకును వెనక్కి తిప్పి భీమ్ సింగ్ వైపు వెళ్ళిపోయారు. ఈ సంఘటన అనంతరం తేరుకున్న ఉపాధ్యాయురాలు అరుణకుమారి వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై వీరబాబు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. యువకులు తెచ్చిన మోటార్ బైక్ పల్సర్ బ్లాక్ కలర్ అని, నంబర్ ప్లేట్ లేదు అని ఆమె వివరించారు. ఈ చోరీలో రెండు తులాల బంగారు గొలుసును తస్కరించడం జరిగిందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జామి పోలీసులు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మండ లంలోని పలు ప్రాంతాలలో చైన్ స్నాచింగ్‌లు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. గతంలో గొడుకొమ్ము రహదారిలోనూ, మండ ల కేంద్రం జామిలోనూ, కొవ్వాడ రహదారిలోనూ ఇలా అనేక ప్రాంతాలలో చైన్ స్నాచింగ్‌లు జరిగాయి. ప్రధానంగా భీమసింగి నుంచి కొత్తవలస వెళ్ళే రహదారిలో సిసి కెమెరాలు లేకపోవడంతో చోరీకి పాల్పడేవారు ఈ రహదారిని ఎంచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ఉన్న పలు ప్రాంతాలలోని సిసి కెమెరాలు ప్రస్తుతం పనిచేయడం లేదు.

విధుల్లో నిర్లక్ష్యం తగదు

వైద్యాధికారులకు ఎమ్మెల్యే హెచ్చరిక

విశాలాంధ్ర-దత్తిరాజేరు: పొరపాటున పిల్లలకు వ్యాక్సిన్ వేసి వికటించి ఉంటే పరిస్థితి ఎలా ఉండేది, ప్రభుత్వానికి ఎంత చెడ్డ పేరు వచ్చేదో! విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం విడనాడి బాధ్యతగా పనిచేయాలని ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య వైద్యాధికారులు డాక్టర్ ఆనంద్ కుమార్, డాక్టర్ సతీష్ లకు హెచ్చరించారు. స్థానిక ప్రాథమిక చికిత్స కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే సురేష్ బాబు తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా గత రెండు రోజుల క్రితం కాలం చెల్లిన వ్యాక్సిన్ను చిన్నారులకు వేసేందుకు పంపిణీ చేయడంలో సిబ్బంది నిర్లక్ష్యం ఏమిటి? అని ప్రశ్నించారు. ఫార్మసిస్ట్ సీతారాం ఆరోజు సెలవులో ఉన్నానని తెలియజేయగా బాధ్యత రహితంగా విధులు చేపడితే చర్యలు తప్పవు అన్నారు. పొరపాటున జరిగిందని వైద్యాధికారులు తెలియజేయగా జూలై నెలలో ఎక్స్పైరీ డేట్ ఉంటే నేటి వరకు నిల్వ ఏమిటని మండిపడ్డారు. వైద్యాధి,కారులు ఇద్దరు నువ్వెంత అంటే నువ్వెంత అని ఇగోలికి పోకుండా సమన్వ యంతో పనిచేయాలని ఎమ్మెల్సీ తెలిపారు. రికార్డులను సక్రమంగా నిర్వహిం చాలని, స్టాక్ రికార్డులు అప్డేట్ గా చేపట్టాలని, ఎప్పటికప్పుడు ఎంపీపీ, ఆరోగ్య కేంద్ర కమిటీ ఛైర్మన్గా తరచూ పర్యవేక్షించాలని గేదెల సింహాద్రి అప్పలనాయుడుకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపీపీ బమ్మిడి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు

నాణ్యమైన భోజనం అందించండి

విశాలాంధ్ర-గుర్ల: జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన, రుచికర భోజనం అందించాలని మధ్యాహ్నం భోజనం పథకం నిర్వహకులకు వైకాపా జిల్లా కార్యవర్గ సభ్యులు పొట్నూరు సన్యాసినాయుడు సూచించారు. మండలంలో పాలవలస లో మండల ప్రాథమిక పాఠశాల నిర్వహకులకు ప్రభుత్వం సమకూర్చిన వంట పాత్రలను, విద్యార్థులకు క్రీడా సామాగ్రి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగానికి సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్దపేట వేస్తున్నారని తెలిపారు. నాడు - నేడుతో పాఠశాలను అభివృద్ధి చేయడంతో పిల్లలకు రోజుకు మెనూతో. భోజనం అందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పెనుమజ్జి అప్పలనాయుడు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు తప్పని వరి పంట కష్టాలు

వేపాడలో మిశ్రమ ఫలితాన్నిచ్చిన వరి పంట

కరువు మండలంగా ప్రకటించాలని రైతుల వేడుకోలు

విశాలాంధ్ర-వేపాడ : ఈ ఏడాది రైతులకు వరి పంట కష్టాలు తప్పలేదు. పంట దశలో వరుణుడు కరుణించక పోవడంతో మెట్టు వరి పొలాలన్నీ పూర్తిగా ఎండిపోగా రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితిలో కొట్టుమిట్టాడు తున్నారు. మెట్ట వరి పరిస్థితి ఆ విధంగా ఉంటే పల్లపు ప్రాంతాల్లోని వరి పంట పరిస్థితి కూడా దారుణంగా తయారయింది. ఇప్పటికే చెరువుల్లోని నీరు పూర్తిగా అడుగంటి పొవడంతో రైతులు నీటి ఇంజన్లుతో తోడేసి వరి పొలాలకు పెట్టినా పంట మిశ్రమ ఫలితమే కనిపిస్తోంది. నిజానికి రైతులు పెట్టిన పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి కానరాకపోవడంతో మండల రైతాంగం దిక్కుతోచని పరిస్థితిలో పడింది. కొంతమంది రైతులు మాత్రం కాస్త కష్టాల నుండి బయటపడే పరిస్థితి ఉండగా 90శాతం మంది రైతులు మాత్రం నష్టాలఊబిలో చిక్కుకుపోయారన్నది యదార్థం. ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో ప్రభుత్వమే రైతులను ఆదుకోవలసి ఉంది.2019లో ఇదే విధంగా కరువు పరిస్థితి నెలకొనగా అప్పట్లో రైతులు అప్పటి ప్రభుత్వం వేపాడ మండలాన్ని కరువు మండలంగా ప్రకటింపజేసి ఆదుకోవాలని కోరినా ఎందుచేతనో పట్టించుకోలేదు. దాంతో అప్పటి ఎన్నికల్లో రైతులు ఆ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేసి ఓడించిన సంగతి అందరికి తెలిసిందే. ప్రస్తుత ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అయినా పట్టించుకోని వేపాడను కరువు మండలంగా ప్రకటింపజేసి రైతులను ఆదుకోవాలని మండల రైతాంగం కోరుతుంది.

సీతంలో వృత్తి మార్గదర్శకత్వం, వ్యక్తిత్వ వికాసం పై ఒకరోజు సెషన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజుల రేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో కెరీర్ గైడెన్స్ మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ పై ఒక రోజు స్పెషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణప్రసాద్, కార్పోరేట్ ట్రైనర్, దుబాయ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భం గా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంటర్వ్యూ నైపుణ్యాలు మరియు విద్యార్థులకు భవిష్యత్ అవకాశాల గురించి, అలాగే విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు విద్యావకాశాలను గురించి వివరించారు. సీతం కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరచు కోవాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ మూర్తి, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జాకేరు యూపీ స్కూలులో జాతీయ జాగరూకత వారోత్సవాలు

విజేతలకు బహుమతులు అందజేసిన ఎస్ కోట యూనియన్ బ్యాంకు

విశాలాంధ్ర-వేపాడ: శృంగవరపు కోట పట్టణంలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మండలంలోని జాకేరు ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ జాగరూకత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు పాటల పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు యూనియన్ బ్యాంకు అధికారులు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ వై. సురేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యదశ నుంచే అవినీతి నిర్మూలనపై అవగాహన కల్పించి నిజాయితీకున్న విలువలను విశదీకరించాలన్నారు. విద్యే ఆస్తిగా బాల్యంలోనే తెలుసుకునేలా ఉపాధ్యాయులు చక్కని బోధనతో విద్యను అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మౌనిక, బ్యాంకు ఆఫీసర్ గీతిక, స్కూలు ప్రధానోపాధ్యాయులు అప్పలసత్యం, ఉపాధ్యాయులు రామసత్యం అప్పారావు, జాకేరు సచివాలయం కన్వీనరు బుద్ధ కృష్ణ, కోలా వీరన్న తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పోషకాహారం పంపిణీ

విశాలాంధ్ర- గజపతి నగరం : పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడు తుందని కాలం రాజుపేట సర్పంచ్ గేదెల ఈశ్వరరావు అన్నారు శుక్రవారం మండలంలోని కాలం రాజుపేట గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో లబ్ధిదారులకు ఆయన పోషకాహారాన్ని పంపిణీ చేశారు ప్రభుత్వం అందించే పోషకాహారాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వాతావరణ ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొనేలా అవగాహన

విశాలాంధ్ర -తెర్లాం/బాడంగి: బీమవరం రైతుభరోసా కేంద్రంలో మండల వ్యవసాయ ధికారి కే. శిరీష ఆధ్వర్యంలో ఏపిఏ సిహెచ్. రాంబాబు వ్యవసాయ సలహా మండలి సమావేశం అధ్యక్షులు చప్ప తిరుపతి రావు అధ్యక్షతన ఏర్పాటు చేసారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొనేలా రైతులు కి అవగాహన కల్పించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లో ధాన్యం రవాణా కోసం వెహికల్ రిజిస్ట్రేషన్ జిపిఎస్ లు అమరిక కోసం లు ముందుగా ఆర్ బీ కే లలో చేపించుకోవాలని తెలిపారు. ప్రతి రోజు పై అధికారాలకు నివేదించడం జరుగుతుందని తెలిపారు.

8న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

విద్యార్థి, యువజన సంఘాల పిలుపు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్/బెలగాం: విశాఖ ఉక్కు పరిరక్షణ కై, కడప ఉక్కు కర్మాగారం నిర్మాణం చేయాలని కోరుతూ కేజీ టు పీజీ వరకు నవంబర్ 8 న రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి యువజన సంఘాలు చేపట్టే విద్యాసంస్థల బందును జయప్రదం చేయాలని ఎఐవైఎఫ్. ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ఓ, డివైఎఫ్ఐ సంఘాల నాయకులు కోరారు.శుక్రవారం బందుకు సంబంధించిన గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పి.రాజశేఖర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వి.జాన్సన్ బాబు, జిల్లా కన్వీనర్ ఎస్.నాగభూషణ్, పిడిఎస్ఓ జిల్లా కన్వీనర్ సోమేశ్, ఏఐవైఎఫ్ నాయకులు కోట అప్పన్న, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ ఎం. వెంకటరమణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పోరాటానికి నవంబర్ 8తో 1000 రోజులు పూర్తవుతున్న సందర్భంగా విద్యార్థి యువజన సంఘాలు ఇబ్బందు చేపడుతున్నాయని, 32 మంది కార్మికులు, యువకులు ప్రాణత్యాగం ప్రతిఫలం ఒక పరిశ్రమలని దేశంలోనే ఆంధ్ర రాష్ట్రంలో ప్రఖ్యాతిగాంచిన పరిశ్రమ విశాఖ ఉక్కు పరిశ్రమ అని ఇటువంటి పరిశ్రమకు తప్పుడు లెక్కలతో నష్టాన్ని చూపించి ప్రైవేట్ పరం చేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్న బిజెపి విధానం రాష్ట్ర ప్రజల పట్ల, దేశానికి ద్రోహం చేపట్టడమేనని విమర్శించారు. 23 వేల ఎకరాల విస్తీర్ణంలో కేవలం 4800 కోట్ల పెట్టుబడితో ప్రారంభమైన పరిశ్రమ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు దాదాపు 54 వేల కోట్లు తిరిగి చెల్లించి 32 లక్షల టన్నుల నుంచి 74 లక్షల టన్నులకు సామర్థ్యాన్ని పెంచుకొని నేడు మూడు లక్షల కోట్లు విలువ చేసే ఆస్తులతో లక్షల మందికి ఉపాధిని కల్పిస్తూ విశాఖ భివృద్ధిలో కీలక పాత్ర పోషించిన స్టీల్ ప్లాంట్ ను కారు చవకగా అదానీ అంబానీలకు కట్టబెట్టడానికి కేంద్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను విద్యార్థి యువజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. రాష్ట్రానికే వెన్నుముక్కగా నిలిచిన ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ నిర్ణయాన్ని బిజెపి ప్రభుత్వం ఉపసహరించుకోవాలని ఉక్కు కార్మిక సంఘాలు వెయ్యి రోజులుగా దీక్షలు చేపడుతున్నప్పటికీ మోడీ స్పందించకపోవడం చాలా దుర్మార్గమన్నారు. ఎన్నికలలో కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మోడీ, పూర్తిగా మరిచారని ఇటువంటి మోడీ నిర్ణయాల వల్ల రాష్ట్రానికి ఇంత అన్యాయం జరుగుతున్న రాష్ట్రంలో ఉన్న వైసిపి టిడిపి జనసేన పార్టీల నాయకులు కనీసం

స్పందించకపోవడం చాలా దుర్మార్గమని వాపోయారు. కావున ఇకనైనా మోడీ మోసపూరిత వైఖరిని గమనించి రాష్ట్ర స్వప్రయోజనాల కోసం విద్యార్థి యువజన సంఘాలు చేపడుతున్న బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని అలాగే మేధావులను, అభ్యుదయ వాదులను, రాష్ట్ర సంక్షేమ రాజకీయ, సంఘాలను కూడా విజ్ఞప్తి చేశారు. బిజెపి మోడీ రాష్ట్రానికి చేసిన మోసాన్ని ద్రోహాన్ని విస్తృతంగా అన్ని విద్యాసంస్థలకు, విద్యార్థుల వద్దకు ఈ బందు పిలుపు చేరుతుందని, ఈ బంధు జయప్రదంకై విద్యాసంస్థ యాజమాన్యం, మేధావులు, అభ్యుదయవాదులు స్పందించి స్వచ్ఛందంగా బందును ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు స్వచ్ఛందంగా బందులో పాల్గొని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్ఓ, ఏఐవైఎఫ్, డివైఎఫ్ఐ సంఘాల నాయకులు కె. రాజు, సీహెచ్ సింహాచలం, ముకేశ్, నాగేంద్ర, పి. రవికుమార్ ఎ. సుమన్ పాల్గొన్నారు.

షార్ట్ ఫిలిం మోజుకు యువకుడు బలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: షార్ట్ ఫిలింలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న యువకుడు ప్రాణత్యాగం చేసుకునే పరిస్థితి పట్టణంలో నెలకొంది. పట్టణంలోని కొత్తవలస ప్రాంతంలో గల మణికంఠ కాలనీలో నివాసం ఉంటున్న విశ్వ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన దుప్పలపూడి రమేష్ కుమారుడు సునీల్ గురువారం అర్ధరాత్రి ఇంటిలో గల సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని మరణించాడు. పట్టణ ఎస్ఐ నారాయణరావు అందించిన వివరాలు ప్రకారం సునీల్, తన తల్లి అయిన సరస్వతి రేణుకను షార్ట్ ఫిలిం తీసేందుకు 50వేల రూపాయలు ఇమ్మని అడిగాడని నా దగ్గర డబ్బులు లేవని తల్లి అనడంతో మనస్థాపానికి గురైన సునీల్ ఉరి వేసుకోవడం జరిగిందన్నారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పది లో శతశాతం ఫలితాలు సాధించాలి

ఐటిడిఏ పిఓ విష్ణుచరణ్

విశాలాంధ్ర-కురుపాం : పదవ తరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలని పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి విష్ణు చరణ్ అన్నారు. స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల వసతి సౌకర్యాలు, బోధన, అభ్యాసం తదితర అంశాలను ఆరాతీశారు.. ఆహార పదార్థాల తయారీ విధానం, వంట గది శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. నాడు నేడు పనులు వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారు చదువుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు విద్యార్థులు కు కీలకమని ఇప్పటి నుంచే ప్రణాలికాబద్ధంగా చదవాలని హితవు పలికారు. ఒత్తిడి లేని విద్యనభ్యసించాలని సూచించారు. సబ్జెక్టులలో సంశయాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఇంగ్లీష్, గణితం మీద దృష్టి సారించాలని అన్నారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కీలకమని, భవిష్యత్తును మలచుటకు బాటలు వేస్తుందన్నారు. శ్రద్ధతో, ఇష్టంతో చదవడం ద్వారా కష్టం ఉండదని ఆయన చెప్పారు. అనంతరం పెట్రోల్ బంకు పనులు పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.రామగోవింద ,వసతి గృహ సంరక్షణ అధికారి కె.సూర్యనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీస్ పరీక్షలను పరిశీలించిన ఎంపిడిఓ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని 20స్కూల్లు లో జరుగుతున్న సీస్-2023 పరీక్షలను ఎంపిడిఓ కృష్ణ మహేష్ రెడ్డి, ఎంఈఓలు సూరిదేముడు, ముప్పల వెంకటరమణలు సందర్శన చేశారు.శుక్రవారం వారు స్థానిక ఉన్నత పాటశాలలో 6, 9తరగతుల విద్యార్థులకు జరుగుచున్న సీస్ పరీక్షలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈఏడాది కొత్తగా 3,6, 9తరగతులకు సీస్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఎంఈఓలు చెప్పారు. వీటిని మూల్యాంకన, నిర్వహించడానికి డిగ్రీ చదువుతున్న 30మంది ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.మండలంలో 3వతరగతి 165మంది, 6వ తరగతి 223మంది, 9వ తరగతి 230మంది సీస్ పరీక్షలను రాస్తున్నారని చెప్పారు. పలు పరీక్షా కేంద్రాలను ఎంఈఓలతోపాటు పరిశీలకుడు పి. కూర్మినాయుడు సందర్శన చేసినట్లు తెలిపారు. హెచ్ ఎం లు ఇళ్ళా ప్రసన్న లక్ష్మి, ఎం. శివున్నాయుడులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వైయస్ఆర్ ప్రమాద బీమా

రూ.5 లక్షల చెక్కు ఎమ్మెల్యే జోగారావు అందజేత

విశాలాంధ్ర- సీతా నగరం: మండల కేంద్రంలోని పెదభోగిలి గ్రామానికి చెందిన యజ్జల బుజ్జి నెలరోజుల క్రితం రోడ్డు ప్రమాద ఘటనలో మరణంచెందగా వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లగా బుజ్జి కుటుంభానికి వైయస్ అర్ ప్రమాద బీమా పథకం ద్వారా 5లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడంతో చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులుతో కలిసి యజ్జల బుజ్జి భార్యకు అందజేసారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అనుకొని రోడ్డు ప్రమాదంవల్ల కుటుంబ పెద్దను కోల్పోయి కష్టములో ఉన్న కుటుంబానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హక్కును చేర్చుకొని నెలరోజుల కాల వ్యవధిలోపలనే వైయస్సార్ ప్రమాద బీభ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయలు ఆర్థిక పరిహారాన్ని మంజూరు చేసి ఆదుకుంటున్న తీరును వివరించారు. అన్ని వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు.ఈకార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు జడ్పిటిసి మామిడి బాబ్జి ,పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు స్థానిక ఎంపిటిసి సురగాల గౌరీకిరణ్, పిఎసిఎస్ ఛైర్మన్ సాకెటి కుర్మారావు, పెదభోగిలి సర్పంచ్ గరికయ్య, జిల్లా పార్టీ కార్యదర్శి పోల ఈశ్వరనారాయణ, సీనియర్ నాయకులు ఆర్వీ పార్థసారథి, పిల్లి సతీష్ కుమార్, పిల్లి సంధ్య,కురమాన శ్రీనివాసరావు, ఈఓ వెంకటరావు,సచివాలయం సిబ్బంది స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రక్క వీదిలో జరుగుతున్న రోడ్డు పనులు, కాలువ పనులు పరిశీలించి వేగవంతంగా పూర్తిచేయాలని కోరారు.స్థానిక ప్రజలు తెలిపిన సమస్యలు పరిష్కారం చేస్తానని చెప్పారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు పై ప్రెస్‌క్లబ్ హర్షం

విశాలాంధ్ర-పాచిపెంట : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన శుక్రవారం కేబినెట్ సమావేశంలో జర్నలిస్టుల పట్ల సానుకూల దృక్పథంతో తీసుకున్న ఇళ్ల పట్టాల కేటాయింపు తీర్మానానికి పాచిపెంట ప్రెస్ క్లబ్ సంతృప్తిని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రెస్ క్లబ్ కన్వీనర్ దండి ఏడుకొండలు ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో పాత్రికేయులకు ఇచ్చిన హామీ మేరకు ఐదేళ్ల అనుభవం కలిగిన ప్రభుత్వ అక్రిడేషన్ పొంది ఉన్న జర్నలిస్టులందరికీ మూడు సెంట్లు ఇంటి స్థలాన్ని కేటాయిస్తూ క్యాబినెట్ ఆమోదం చేయడం హర్షనీయమని వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నల్లి గోవిందరావు అధ్యక్షులు జరిగిన ఈ సమావేశంలో కార్యదర్శి య జ్జపరుపు గౌరీశ్వరరావు, ఉపాధ్యక్షుడు సిహెచ్ వి రమణ, కోశాధికారి పి ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పి వెంకటరమణ, సభ్యులు పాచిపెంట సంతోష్ కుమార్, ఎస్ ఆర్ టి పి ప్రసాద్ రాజు, లావేటి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పన్నును సకాలంలో వసూలు చేయాలి

విశాలాంధ్ర-సాలూరు టౌన్ : పన్నులను సకాలంలో వసూలు చేయాలని వాటిపై దృష్టి సారించాలని జి.నాగరాజు రీజనల్ డైరెక్టర్ సూచించారు. శుక్రవారం సాలూరు పురపాలక సంఘంలో జి.నాగరాజు రీజినల్ డైరెక్టర్ విశాఖపట్నం వారు ఇంటి పన్నులు, కుళాయి పన్నులు కాళీ స్థల పన్నులపై కమీషనర్ మరియు సచివాలయ అడ్మిన్లు వారితో రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో ఉన్న అన్ని విధాలుగా ఉన్న పన్నులు ప్రజలచే సకాలంలో కట్టించాలని తద్వారా పురపాల సంఘం అభివృద్ధిలో ఉంటుందని అన్నారు. అందులో భాగంగా సచివాలయం అడ్మిన్లు ఆస్తి పన్ను వసూలు పై దృష్టి సారించి శత శాతం వసూళ్లు అయ్యేటట్లు చూడాలని ఆదేశించియున్నారు. పట్టణంలో ఎవరైతే ఇంటి పన్ను, కొళాయి పన్ను, ఆస్తి పన్ను కట్టకుండా ఉన్నారో వారికి పన్నులు కట్టడం వల్ల ఉపయోగం ఏంటి అనేది వారికి తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో కమీషనర్ జయరాం, ఏఈ సూర్య నాయుడు, శానిటరీ ఇన్స్పెక్టర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

ఏపీ రైతు సంఘం డిమాండ్

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెలమల సత్యనారాయణ, బుడితి అప్పల నాయుడు, ఇవి నాయుడులతో కూడిన ప్రతినిధి వర్గం కరువు సమస్యను పరిశీలించుటకు శుక్రవారం పార్వతీపురం మండలం సంగంవలస గ్రామంలో ఎండిపోయిన పంటలను పరిశీలించారు. స్థానిక రైతులు ఎదుర్కొన్న సమస్యలను, కరువు పరిస్థితులని అధ్యయనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పల నాయుడు మాట్లాడుతూ సంగంవలస సచివాలయం పరిధిలో సుమారు 1,530 ఎకరాల వరి పంట సాగు అవుతున్నప్పటికీ సెప్టెంబర్ 5న పడిన వర్షాలకు ఆకులు ముదురి చనిపోగా మిగిలిన ఆకుకు వర్షం పడ్డాది కనుక అధిక మదుపులు పెట్టి ఉభాలు చేశారని, పంటకు నీరు లేకపోవడంతో ఇంజన్ పెట్టి చెరువులో నీటిని తోడి అదనంగా పెట్టుబడులు పెట్టి పంటను రక్షించు కుందామని రైతులు పడరాని పాట్లు పడుతుండగా ఇంతలో తెగుళ్ల సోకి ఒకటికి మూడు దఫాలు వ్యవసాయ శాఖ అధికారులు స్థానిక మన గ్రోమర్, సిబ్బంది చెప్పిన సూచన మేరకు రసాయనక క్రిమిసంహారక మందుల ను వాడుతున్నప్పటికీ ఎన్నుపోతున్న పంటలో తెగుళ్లనూ అరికట్టలేదు కదా మరింత కుషించుకుపోతున్నాయన్నారు. పశువులకు మేత కూడా పనికిరా కుండా పంట పోయిందని, చచ్చిపోయిన పంటను రక్షించుకోవడం కోసం వేల రూపాయలు అప్పులు చేసి పెట్టిన పెట్టుబడి నష్టపోతున్న సమయంలో ప్రభుత్వం వ్యవసాయ రెవెన్యూ అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి వాస్తవ లబ్ధిదారులను గుర్తించి కరువు మండలంగా ప్రకటన చేసి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఈనెల 6 న కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతుందన్నారు. సంవత్సర కాలం బ్రతకాలి, పంట నష్టపరిహారమే కాకుండా కుటుంబ జీవనానికి ప్రభుత్వం పరిహార మివ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యామ్నాయం ఆలోచించాలని, పశువుల మేతకు గడ్డి కూడా కొరత రాబోతుందని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారన్నారు. తోటపల్లి, రావాడ గెడ్డ, జంఝావతి, పెదలంకలం వెంగళరాయ కాలువలు ఉన్న ఆయకట్టు భూముల పరిస్థితి కూడా ఇదే పరిస్థితి ఉందని కావున క్షేత్రస్థాయి పరిశీలన జరిపి రైతులను ఆదుకోవడానికి తక్షణ చర్యలు చేపట్టాలని కరువు నివారణ చర్యలతో రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంగంవలస గ్రామ రైతులు మిరియాల మోహన్ రావు, కృష్ణమూర్తి, గుంట్రెడ్డి తమ్మి నాయుడు, బడే సత్యనారాయణ, పెంట వరలక్ష్మి, చింతల చిట్టెమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.

జగనన్న కు చెబుదాం కార్యక్రమానికి వినతుల వెల్లువ

విశాలాంధ్ర-సీతంపేట: మండల వారీగా నిర్వహిస్తున్న జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన వినతులను సకాలంలో పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిం దరావు ఆదేశించారు. శుక్రవారం సీతంపేట ఐటిడిఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన జగనన్నకి చెబుదాం కార్యక్ర మంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, రెవెన్యూ డివిజ నల్ అధికారి ఎమ్. లావణ్యతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. జగనన్న కు చెబుదాం కార్యక్రమంలో 159 వినతులు రాగా వాటిలో ఎక్కువగా ప్రజలు తమ గ్రామ సమస్యలు, రహదారులు తాగునీరు విద్యా వైద్యం ఉపాధి మరియు వ్యక్తిగత సమస్యలు పరిష్కారం గురించి వినతులు అందజేశారు. జాయింట్ కలెక్టర్ సమస్య లపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి అదేశాలు, సూచనలు చేశారు.కొత్త గూడ పంచాయతీ సర్పంచ్ సవర సుశీల పంచాయతీ పరిధిలో గల గ్రామాలు దిసరిగూడ, రచ్చబండ, పెదగూడలో సి సి రోడ్లు, వీధికాలువ, వరద గోడ పనులు మంజూరు చేయాలని కోరారు. పెద్దూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ హిమరిక ఆదిలక్ష్మి పంచాయతీ పరిధిలో గల బొంగుడ గూడ, పెద్దూరు, వలగెడ్డ, వలసగూడ గ్రామాలకు రోడ్లు, సీసీ రోడ్లు, కాలువలు మంజూరు చేయాలని కోరారు.సీతంపేట మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న సుమారు 200 మంది సచివాలయం ఉద్యోగులు వారికి ఏజెన్సీ అలవెన్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.కె పి ఈత మానుగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ సవర భారతి పంచాయతీలో గల తురైపు గూడ గ్రామంలో స్కూల్ ఏర్పాటు చేయాలని, తరైబు,ఈతమాను గూడ, నల్లబెన్నడుగూడ, చిన్న కంబ గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలని కోరారు. వలగజ్జి గ్రామం నుండి సీదిగుడ గ్రామంనకు బిటి రోడ్డు మంజూరు చేయవలసిందిగా గ్రామపంచాయతీ సర్పంచ్ ఎస్‌నర్స మ్మ వినతిపత్రం అందజేశారు. మర్రి పాడు గ్రామపంచా యతీ సర్పంచ్ వి. రమ, గ్రామస్తులు గ్రామంలో గల చెక్ డాం తితిలి తుఫానులో దెబ్బతిం దని, అందువల్ల సాగుభూములకు నీరు అందటం లేదని కావున చెక్ డ్యాం మరియు కాలువలు మరమ్మత్తులుచేసి వారి భూములకు సాగునీరు అందించాలని కోరారు. పుబ్బాడ గ్రామం నుండి పెద్ద పల్లంకి గ్రామంనకు రోడ్డు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని కావున రోడ్డు నిర్మించాలని పుబ్బాడ గ్రామ సర్పంచ్ కె. పద్మ కోరారు. కిల్లాడ పంచాయతీ గ్రామ సెక్రెటరీ అప్పలస్వామి ని మార్పు చేసి వేరొకరి ని నియమించవలసిందిగా గ్రామ సర్పంచ్ వి. సరస్వతి గ్రామస్తులు కోరారు. చిన్న పల్లంకి గ్రామ పంచాయతీ పెద్దపల్లకి గ్రామంలో 15 మంది చిన్న పిల్లలు ఉన్నారని వారికి అంగన్వాడి కేంద్రం ఏర్పాటుచేయాలని, పెదమల్లంకి గ్రామం నుండి పెదమల్లంకి వలస గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఏ రామ్మూర్తి మరియు ఇతరులు కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి. జగన్నాథ రావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్ కుమార్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు, జిల్లా పంచాయతీ అధికారి బలివాడ సత్యనారాయణ, జిల్లా ఉద్యానవన అధికారి కె.వి.ఎస్.రెడ్డి, జిల్లా పశు సంవర్ధక అధికారి డా,జే.రత్నాకర్, బిసి సంక్షేమ అధికారి ఎస్.కృష్ణ, ముఖ్య ప్రణాళికా అధికారి వీర్రాజు, ఎల్.డి.ఎమ్ జే ఎల్ ఎస్ మూర్తి, ఈ ఈ సింహాచలం పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలి

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ విధాన మండలి శాసనసభ్యులు రఘువర్మ

విశాలాంధ్ర-బెలగాం: ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ విధాన మండలి శాసన సభ్యులు పాకలపాటి రఘువర్మ, ఎపిటిఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలకృష్ణారావు, ఉమ్మడి విజయనగరం జిల్లా గౌరవాధ్యక్షులు బంకురు జోగినాయుడు పార్వతీపురం ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ సంఘ భవనంలో శుక్రవారం విలేఖరుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలు ద్వారా వివిధ వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను నిర్దిష్ట సమయంలో అందించే విధంగా 8 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారని, నవరత్నాలే కాకుండా ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో కూడా ప్రతీరోజూ గరిష్టంగా 16 గంటలు పనిచేసే పరిస్థితులు కూడా ఎక్కువగానే ఉన్నాయని, గెజిటెడ్ ఆఫీసర్లు, గ్రూప్-1 ఆఫీసర్లు కూడా నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారు కానీ వారియొక్క 150 నెలలకు చెందిన 11 విడతల డిఎ బకాయిలను 2018 జూలై నెల నుండి నేటికీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదన్నారు. వారు కాకుండా 2,40,000 మంది సర్వీసు పెన్షనర్లకు కూడా సదరు డిఎ బకాయిలను చెల్లించలేదని వీటితో పాటు సరెండరు లీవు బకాయిలు, పిఎఫ్, ఎపిజిఎల్ఐ చివరి చెల్లింపులు కూడా రాష్ట్ర ప్రభుత్వం ఈ సం. ఏప్రిల్ నెల నుండి బాకీ పడి ఉందన్నారు. ఒక్క విజయనగరం జిల్లా లోనే పంచాయి తీరాజ్ విభాగంలో పనిచేయుచున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు గత నెల వరకు 36 కోట్ల 58 లక్షల 82 వేల పిఎఫ్, పార్టు/ఫైనల్ పేమెంట్ల ను రాష్ట్ర ప్రభుత్వం బాకీ పడిందని, పురపాలక, నగరపాలక సిబ్బంది ఎవ్వరికీ పిఎఫ్ ఎక్కౌంటు నెంబర్లు లేక అనేక సం.ల నుండి వారి డిఎ, పిఆర్సీ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో ఉండిపోయా యన్నారు. సదరు బకాయిలు మున్సిపల్ ఉద్యోగ్యులకు చెల్లించుటలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని విమర్శించారు. ప్రతీ మండల విద్యాకార్యాలయాల నిర్వహణకు రూ. 1,20వేలు, స్కూల్ కాంప్లెక్స్ కు రూ. 35వేలు, 200 మంది విద్యార్థులు కలిగియున్న ప్రతీ ఉన్నత పాఠశాలకు రూ. 1,00,000/-లు, ప్రాథమిక పాఠశాలకు రూ. 12,500/- లు గ్రాంట్ల ను 2020 సం. నుండి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయలేదని, అంతేగాక కెజిబివి కాంట్రాక్ట్ సిబ్బందికి ఎవ్వరికీ కూడా 3 నెలల నుండి జీతాలు చెల్లించలేదన్నారు. ఈ బకాయిలన్నింటినీ తక్షణమే చెల్లించి ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం వారికి ఊరట కలిగించాలని అన్నారు. సమావేశంలో ఎపిటిఎఫ్ గరుగుబిల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు తిప్పాన సన్యాసిరావు, అల్లు మహేశ్వరరావు, రిటైర్డ్ ఉద్యోగ సంఘ నాయకులు రౌతు తవిటినాయుడు, గుళ్ల దాలినాయుడు, ఎస్వీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

అక్రమంగా మట్టి తవ్వకాలు

లక్షలాది రూపాయిలుకు విక్రయాలు జరుపుతున్న వ్యాపారులు

అర్థరాత్రి నుండి తవ్వకాలు

ప్రేక్షక పాత్ర పోషిస్తున్న రెవిన్యూ అధికారులు

అధికారులు కనుసన్నల్లో జరుగుతున్న వ్యాపారం

నేతుకు కొమ్ముకాస్తున్న అధికారులు

విశాలాంధ్ర-మెరకముడిదాం : మెరకముడిదాం మండలం గర్భాం పంచాయతీ లో గల 311 సర్వే నెంబర్ లో గల ఎర్ర చెరువులో అర్ధరాత్రి నుండి అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపినా సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. కళ్ళారా లక్షలాది రూపాయిలు అక్రమ వ్యాపారులు సంపాదిస్తున్నా తమకేమి పట్టనట్లుగా అధికారులు వ్యవహరించటం అక్రమ వ్యాపారులు ఇస్తారాజ్యాంగా వ్యవహరిస్తు న్నారు. ముఖ్యంగా రాత్రి పగలు తేడా లేకుండా అధిక సంఖ్యలో ట్రాక్టర్ లు పెట్టి జెసిబి తో నిత్యం మట్టి తరలించటం పరిపాటిగా మారింది. అంతేకాకుండా అక్రమంగా మట్టి తవ్వకాలుకు సంబంధించి ఫోటోలు తీసే పాత్రికేయులపై, అక్రమంగా మట్టి తవ్వుతున్న వ్యాపారి సన్యాసిరావు దాడికి పాల్పడటం పలువురును ఆశ్చర్యానికి గురిచేసింది.అంతేకాకుండా గురువారం రాత్రి నుండి శుక్రవారం వరకు మట్టి తవ్వకాలు జరిపినా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవటంతో స్థానికులు నుండి తీవ్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక నేతలుకు అధికారులు వత్తాసు పలకటంతో ఇద్దరు మధ్య సయోధ్య కుదిరినట్లు తెలుస్తుంది. అక్రమంగా మట్టి తవ్వుతున్న వ్యాపారులు నిత్యం 20 నుండి 30 వాహనాలు వరకు మట్టి తవ్వకాలు జరుపుతున్నారు. దీనిబట్టి ఒక్కో వాహనానికి రూ.500లు వరకు వసూలు చేస్తున్నారు. ఇలా వసూలు చేయటం తో రోజుకు అక్రమ వ్యాపారులు ఎంతసంపాదిస్తున్నారో అధికారులుకే తెలియాలి మరి. నిత్యం మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు ప్రక్కన మట్టి దందా జరిగినా అధికారులు ప్రేక్షక పాత్ర పోషించటం వెనుక ఆంతర్యం ఏమిటోనని పలువురు గుసగుసలు ఆడుకుంటున్నారు. వాస్తవాలు వెలుగు తీసే పత్రిక ప్రతినిధులు పై దాడి చేయటం పలువురును విస్మయానికి గురుచేసింది. అంతేకాకుండా నిత్యం ఇదే తరహాలో మట్టి తవ్వకాలు జరిగినా అధికారులు పట్టించు కోక పోవటం వెనుక ఆంతర్యం ఏమిటోనని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇంత భాహటంగా పట్టపగలే మట్టి తవ్వకాలు జరిగినా అధికారులు పట్టించు కోకపోవటంతోస్థానికులు నుండి తీవ్రంగా విమర్శలు వినిపిస్తున్నాయి. నేతలు మా చేతిలో ఉంటే విలేఖర్లు ఎవరు అని అక్రమ మట్టి తవ్వకాలు వ్యాపారులు అనటం స్థానికులును విస్మయానికి గురిచేసింది. ఇటువంటి అక్రమ వ్యాపారులుపై చర్యలు చర్యలు తీసుకోని పక్షంలో కొట్లాది రూపాయలుకు పడగెత్తేఅవకాశం వుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలును నివారించాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.

తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కుమారుడి వితరణ

శ్రీ సీతారాముల ఆలయానికి రూ. 31వేల మైక్ సెట్ సామాన్లు

విశాలాంధ్ర-వేపాడ : ధనమేరా అన్నిటికీ మూలం అన్నాడో సినీ కవి.నేటి సమాజంలో డబ్బుకి ఇచ్చే విలువ జన్మనిచ్చిన తల్లిదండ్రులకు కూడా ఇవ్వడం లేదన్నది యదార్థం. కానీ కొంతమంది విజ్ఞులు మాత్రం తల్లిదండ్రులు, బంధాలు అనుబంధాలకు పెద్దపీట వేస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారనడంలో సందేహం లేదు. మండలంలోని చినగుడిపాల గ్రామానికి చెందిన నచ్చిరెడ్డి దేముడునాయుడు మాత్రం ఇదే కోవకు చెందుతారు. స్వర్గస్తులైన తల్లిదండ్రులు నచ్చిరెడ్డి పెడతాత, అప్పడమ్మలను గుర్తు చేసుకుంటూ గ్రామంలోని శ్రీసీతారాముల వారి ఆలయానికి రూ. 31వేలు విలువ చేసే మైక్ సెట్ ను వితరణగా అందజేశారు. గ్రామ సర్పంచ్ బోజంకి రామునాయుడు చేతుల మీదుగా యాంపిల్ ఫ్లేయరు, రెండు హారన్లు, ఒక సిగ్నల్ రిసీవర్, మూడు మైక్ లు ఆలయానికి నచ్చిరెడ్డి దేముడునాయుడు సమకూర్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేచలపు నాయుడుబాబు, వేచలపు రామకృష్ణ, కోట అప్పలనాయుడు, రమణమూర్తి తదితరులు పాల్గొని దేముడునాయుడును అభినందించారు.

జగనన్న ఆరోగ్య సురక్ష విజయవంతం చేసిన అధికారులకు సన్మానం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : మండలంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను విజయవంతం చేసిన ఎంపీడీవో శేషుబాబు, కొట్టాం పీహెచ్సీ వైద్యాధికారి ఝాన్సీ, పంచాయతీ విస్తారణాధికారి లక్ష్మీలను మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, ఎంపీపీ ఎన్.సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుధారాజు, జెడ్పిటీసీ ఎం.వెంకటలక్ష్మి తదితరులు ఘనంగా సన్మానించారు. ఎస్.కోట మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో ఎం.పి.పి. నంది సోమేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సర్వసభ్య సమావేశములో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశములో వ్యవసాయం, విద్యుత్, వైద్య ఆరోగ్య, ప్రజా రవాణా (ఆర్.టి.సి), రెవెన్యూ, పౌరసరఫరాలు, పంచాయితీ రాజ్, విద్య మొదలగు శాఖల పనితీరుపై సమీక్ష జరిగింది. ఈ సర్వసభ్య సమావేశములో జె.డ్పి.టి.సి. మమ్ములూరి వెంకటలక్ష్మి, వైస్.ఎం.పి.పి. ఇందుకూరి సుధారాజు, ఎం.పి.టి.సిలు, సర్పంచులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషుబాబు, మండల తహసీల్దార్ డి.శ్రీనివాసరావు, పంచాయితీ విస్తరణాధికారి లక్ష్మి, అన్నిశాఖల మండలస్థాయి అధికారులు హాజరయ్యారు.

వరి పొలాలను సందర్శించిన ఎస్.కోట బాలికోన్నత పాఠశాల విద్యార్థినిలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట మండలంలోని సంతగౌరమ్మపేట క్లస్టర్ పరిధి వినాయకపల్లి గ్రామంలో ప్రకృతి, సేంద్రీయ పద్ధతిలో సాగుచేస్తున్న వరి పొలాలను ఎస్.కోట బాలికోన్నత పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థినిలు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం గురించి తెలుసుకున్నారు. అలాగే వరిలో కషాయలు, ద్రావణాలు, గట్లపై బహుళ జాతి పంటల సాగును, ద్రవజీవామృతం తయారు చేయడం, కషాయాలు తయారు చేయడం , వాటి ఉపయోగాలు గురించి తెలుసుకున్నారు. మండల యాంకర్ అరిగి ఈశ్వరమ్మ విద్యార్థినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఐసిఆర్పి శిరపరపు రాము, రైతులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రధానాధికారి సమీక్ష

విశాలాంధ్ర-విజయనగరం: అన్ని జిల్లాల కలెక్టర్లతో, జిల్లా ఎస్.పి లతో రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ , రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా. శుక్రవారం రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. లా అండ్ ఆర్డర్, చెక్‌పోస్టు ల ఏర్పాటు, కమ్యూనికేషన్ వ్యవస్థ తదితర అంశాలపై వివరాలను, రాబోయే ఎన్నికలకు సంబంధించి సమగ్ర వివరాలు, ముందస్తు ఏర్పాట్లపై సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్పీ దీపిక, డిఆర్ఓ అనిత, తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 5వ తేదీన విశాఖలో ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం...

విశాలాంధ్ర-బెలగాం: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని ఈనెల 5వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు విశాఖపట్నం అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్నట్లు సంఘం వ్యవస్థాపకుడు, రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శివార్జున శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘానికి ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. కావున అన్ని జిల్లాల నుండి జిల్లా, రాష్ట్ర నాయకులు అందరూ సమావేశానికి ఉద్యమ స్ఫూర్తితో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జగన్‌ది నిరంకుశ పాలన

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి నీచమైన పాలన చేస్తున్నారని జనసేన నేత గురాన అయ్యలు ఆరోపించారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంకుశ పాలన నడుస్తోందని మండిపడ్డారు. చంద్రబాబుపై రోజుకొక తప్పుడు కేసు పెడుతు న్నారని ఆరోపించారు. ప్రతిపక్షనేతలు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, కేసులు పెడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అరాచక పాలన అంతమొందించే సమయం దగ్గర పడ్డిందన్నారు.రాజకీయ కక్షతో రగిలిపోతున్న సీఎం తీరు ఎలా వుందో రాష్ట్ర ప్రజలకు అర్థమైందని, ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో నేటికీ ఒక్క ఆధారం కూడా చూపించలేదన్నారు. మద్యంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి లేవనెత్తిన ప్రశ్నలు సమాధానం చెప్పే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వాటికి సమాధానం చెప్పకుండా ప్రజలను మభ్యపెట్టడానికి గత ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కంపెనీల అనుమతులపై కేసు నమోదు చేయడం సిగ్గుచేటున్నారు.అలాగే ఏపీలో ఇసుక తవ్వకాలపై సీబీఐ, సీవీసీ విచారణ జరిపించాలని తెలుగు దేశం ఎంపీలు ఫిర్యాదు చేస్తే....దానికి ప్రతిగా గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న ఇసుక పాలసీ పై కేసు నమోదు చేయడం దారుణమన్నారు.పాడి గేదెల కొనుగోలులో 2,887 కోట్ల రూపాయల మేర కుంభకోణం జరిగిందని సాక్ష్యాధారలతో జనసేన పీఏసీ ఛైర్మన్? నాదెండ్ల మనోహర్ ఆరోపణలు చేశారన్నారు. ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి వుంటే ఈ స్కాంపై శ్వేత పత్రం విడుదల చేయాలని, సీబీఐ విచారణకి ఆదేశించాలని డిమాండ్ చేశారు.

ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంపై డిగ్రీ కళాశాలల్లో అవగాహన



విశాలాంధ్ర-శృంగవరపుకోట : విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధ్యాన్యత, వినియోగం, ఓటు హక్కు నమోదు తదితర అంశాలపై ఎస్.కోటలోని ప్రభుత్వ జూనియర్, ప్రభుత్వ డిగ్రీ, ఆక్స్ఫర్డ్ డిగ్రీ కళాశాలల్లో తహశీల్దార్ డి.శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తహశీల్దార్ శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం వారి ఉత్తర్వుల ప్రకారము అక్టోబరు 27 నుండి డిసెంబర్ 9వ తేదీ వరకు ఓటర్ల నమోదు కార్యక్రమము జరుగుతుందని వెల్లడించారు. నవంబర్ 4, 5 తేదిలలో, డిసెంబర్ 2 ,3 తేదిలలోను ప్రత్యేక క్యాంపెయిన్ డే కార్యక్రమం నిర్వహించనున్నట్టు తెలిపారు. సదరు స్పెషల్ క్యాంపెయిన్ డే సమయములో సంభందిత బీఎల్వోలు వారి పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటూ వారి విధులను నిర్వహిస్తారని తెలియజేసారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోనవలసినదిగా పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ పి.కీర్తన, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కేశవరావు, ఆక్స్ఫర్డ్ కళాశాల సిబ్బంది, బీఎల్ఓలు సూర్యకుమారి, అడవి నాయుడు, మోనిక పాల్గొన్నారు.

ఆధునిక తరంలో డేటా సైన్స్ విప్లవాత్మక మార్పులు

లెండి లో డేటా సైన్స్ పై గెస్ట్ లెక్చర్ లో స్విగ్గీ డేటా సైంటిస్ట్ విశ్వనాథ్

విశాలాంధ్ర-డెంకాడ: గంగవరం లెండి ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ డిపార్ట్మెంట్ లో డేటా సైన్స్ పై జరిగిన గెస్ట్ లెక్చర్ లో ముఖ్య అతిథిగా బెంగుళూరు కు చెందిన స్వింగే కంపెనీ సీనియర్ సైంటిస్ట్ విశ్వనాథ్ గంగవరం విచ్చేసి సంస్థ కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. నేటి ఆధునిక డిజిటల్ ప్రపంచంలో విస్తారమైన లావాదేవీలు, డేటా విస్తరణ ఎన్నోపరిశ్రమల ఏర్పాటుకు దోహదపడిందని, అదే విధంగా సవాళ్లు, పరిష్కారాలకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొంటూ ఈ డేటా విప్లవం అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలైన కృత్రిమ మేధస్సు వంటి డేటా శక్తిని ఉపయోగించగల నైపుణ్యం కలిగిన నిపుణులకు మరింత డిమాండ్ ను తీసుకు వస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో డేటా ఆధారిత ప్రపంచంలో వ్యాపార సవాళ్లను ఎదుర్కోవడానికి డేటా సైన్స్ పై శిక్షణ పొందేటట్లు విద్యాసంస్థలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిస్తూ ఆ దిశగా పని చేస్తున్న లెండి కళాశాలను అభినందించారు. ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, క్రిటికల్ థింకింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ డెవలప్ చేసుకుంటే నేటి తరం ఇండస్ట్రీ లో మంచి స్థాయి కి ఎదగగలరని చెప్పారు. హెచ్ఓడి డాక్టర్ ఎ.రామారావు ఈ లెక్చర్లో పాల్గొని అతిథిని సత్కరించి కళాశాలలో ఇటువంటి గెస్ట్ లెక్చర్స్ ద్వారా ఎమెర్జెంట్ టెక్నాలజీస్ పై అవగాహన కల్పించి విద్యార్థులను ప్రోత్సహిస్తామని చెప్పారు. కార్యక్రమం లో సంస్థ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ హరిబాబు తమ్మినేని డీన్ ప్లేస్‌మెంట్స్ జి ప్రకాష్ బాబు పాల్గొనగా విభాగపు ఆచార్యులు యుగంధర్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, కార్తీక్, రామచంద్ర రావు కార్యక్రమ నిర్వహణను చూసుకున్నారు.

ఒలింపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య కామాక్ష నగర్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఒలింపియాడ్ పరీక్షలో శ్రీ చైతన్య కామాక్ష నగర్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. కె . ఏ.ట్ ఒలింపియాడ్ లో మ్యాథమెటిక్స్ 26, ఫిజిక్స్ 7, కెమిస్ట్రీ 17 ,సెకండ్ లెవల్ అర్హత సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస రావు అభినందించారు. పిల్లలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లల్లో ఉన్న సబ్జెక్ట్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని జ్యోతి పాఠశాల డీఎన్ జామి చిన్న , త్రినాధ నాయుడు అభినందించారు.

మున్సిపల్ సామగ్రి వేలం

విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: మున్సిపల్ పరిధిలోని ఐదు రిజర్వాయర్ ల వద్ద గల ఇనుప సామాగ్రి అయిన జిఐ పైప్స్, ప్లాస్టిక్ పైప్స్, బోర్ మెటీరియల్స్, ఎలక్ట్రికల్ మెటీరియల్స్, లైబ్రరీ కార్యాలయం నందు గల పాత న్యూస్ పేపర్స్ ను శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రామప్ప నాయుడు ఆధ్వర్యంలోవేలంనిర్వహించారు.ఇనుప సామాగ్రి, స్క్రాప్ సామాగ్రికి ధరావతు వెయ్యి రూపాయలు, కేజీకి 30 రూపాయలు గాను, పాత న్యూస్ పేపర్లకు ధరావత్తు 500 రూపాయలు గాను, కేజీ 20 రూపాయలు గాను, సర్కారు వారి పాట నిర్ణయించగా ఇనుప సామాగ్రి వగైరాలను 36 రూపాయలు చొప్పున గుణుపూరు వెంకట్రావు పాడగా, న్యూస్ పేపర్లను కేజీ 27 రూపాయలు చొప్పున రణభేరి రేష్మ పాడారు. ఈ వేలం పాటలో రెవెన్యూ అధికారి డి రుబెన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ పి నారాయణ రావు, పుష్పలత తోపాటు పాటదారులు గ్రంధి లక్ష్మణ మూర్తి, వారణాసి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.ఈ వేలం పాటను కౌన్సిల్ ఆమోదంకు లోబడి ఖరారు చేయబడినదని కమిషనర్ తెలిపారు.

పదో తరగతిలో శత శాతం ఫలితాలు సాధించాలి : ఆర్డీఓ హేమలత



విశాలాంధ్ర-కొమరాడ: వచ్చే ఏడాది జరగనున్న 10వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలని పార్వతీపురం రెవిన్యూ డివిజన్ అధికారి హేమలత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కేజీబివి పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారు చదువుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు కీలకమని ఇప్పటి నుంచే బాగా చదవాలని హితవు పలికారు. ఒత్తిడి ఉండరాదని ఆమె సూచించారు.ముఖ్యంగా ఇంగ్లీష్, గణితం హిందీ సబ్జెక్టుల మీద దృష్టి సారించాలని పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కీలకమని, భవిష్యత్తును బాటలు వేస్తుందన్నారు. శ్రద్ధతో, ఇష్టంతో చదవడం ద్వారా కష్టం ఉండదని ఆమె చెప్పారు అనంతరం పదో తరగతి విద్యార్థులకు బోధించిన ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు. పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమమైన ఉత్తీర్ణతలు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాల పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు తక్కువ మార్కులు వచ్చే సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యా బోధనలు అందించి ప్రత్యేక తరగతులు నిర్వహించి వారికి ఉత్తమమైన మార్కులు వచ్చే విధంగా ఉపాధ్యాయులకు కృషి చేయాలన్నారు. అనంతరం ఆరు 9వ తరగతి నిర్వహిస్తున్న మోడల్ పరీక్షలను ఆర్డీవో పరిశీలించారు. పలువురు విద్యార్థులకు హిందీ సబ్జెక్టు పై చదివించేందుకు ప్రయత్నం చేసినప్పటికీ కొందరు విద్యార్థులు తడబడడంతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇకనుంచి ప్రతి వారంలో ఒకటి లేదా రెండుసార్లు కేజీబీ పాఠశాలను సందర్శిస్తానని అన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ భుజంగరావు, మండల విద్యాశాఖ అధికారి జామి నారాయణస్వామి రెవిన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అరుణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం రవాణా వాహనానికి జిపిఎస్ సిస్టం తప్పనిసరి

వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్ వెల్లడి



విశాలాంధ్ర-జామి: ఈఏడాది ఖరీఫ్‌కు సంభందించి ధాన్యం కొనుగోలులో రవాణాకు వినియోగించే వాహనాలకు జిపిఎస్ విదానం తప్పనిసరిగా అమర్చు కోవాలని మండల వ్యవసాయాధికారి పి.కిరణ్‌కుమార్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రవాణా వాహనాలకు జియో ట్రాకింగ్ పరికరాన్ని అమర్చాలని ఆదేశించడంతో ఈవిషయమై రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈమే రకు శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశాలను నిర్వహించారు. జిపిఎస్ సిస్టంను అమర్చేందుకు వాహన యజమాని ఇప్పుడే రూ.2470లు చెల్లించాలని, వాహన యజమాని రైతులు అయితే మొదటి సారి రవాణా చేసేటప్పుడు ప్రభుత్వం చెల్లించే రవాణా మొత్తంలో జిఎస్‌టితోపాటు రూ.2970లను మినహాయించు కోవడం జరుగుతుందన్నారు. అలాగే లోటు వర్షపాతం వలన నీటి ఎద్దడికి గురయ్యే వరిలో రైతులు మల్టీ కె ఎరువును 5 గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకుంటే 7నుంచి 10 రోజుల పాటు పొట్ట పరిస్థితిని తట్టుకుని చేను నిలబడుతుందన్నారు. అలాగే దోమ పోటు నివారణకు సిబ్బంది సూచనలు పాటించాలన్నారు.

ఆటో బైక్ డీ ఇరువురికి పెద్ద గాయాలు

విశాలాంధ్ర-వంగర: మండలంలో మద్దువలమెట్ట మగ్గూరు మధ్య ఆటో మోటర్ బైక్ డీకొన్నాయి.ఈ రెండు వాహనాలు బారీగా గు ద్దుకోవటం వల్ల బైక్ పై వెళ్ళిన ఇరువురుకు తీవ్ర గాయాలయ్యాయి. మోకాలు విరిగిపోయాయి. ఈ మేరకు 108 సిబ్బంది తెలిపారు.వివరాల్లోకి వెళితే మద్దువలస గ్రామానికి చెందిన దాకవరపు సాయి (19), కోణారి ముఖేష్ (17) ఇరువురు అబ్బాయిలు ఒకే మోటర్ బైక్ మీదను గ్యాస్ బండ ఫిల్లింగ్ ఫిల్లింగ్ కోసం వంగర గ్యాస్ ఆఫీస్ కి బయలు దేరి వెళ్తున్నారు. అదే సమయంలో సంగాం గ్రామానికి చెందిన శనపతి అప్పల నాయుడు తన ఇనుప సామానులతో లగేజ్ ఆటో పై రాజాం వెల్ల టానికి వెళ్తుండగా మెట్ట మగ్గూరు మద్దువలస గ్రామాల మధ్యకు వచ్చేటప్పటికీ ఈ రెండు వాహనాలు ఎదురెదురుగా బలంగా ఢీకొట్టడంతో ఇరువురు కి బలమైన గాయాలయ్యాయి. ఈ సంఘటనలో సాయికి ఎడమ మోకాలు, మోకాలు క్రింద భాగంలో రెండు దగ్గర్ల కాలు నుజ్జు నుజ్జు అయ్యాయని, ముఖేశ్ కు కుడి మోకాలు విరిగినట్లు,ఆటో డ్రైవర్ కు ఎటువంటి గాయాలు కాలేదని 108 సిబ్బంది జగదీశ్, పవన్ చెప్పారు. అంతే కాకుండా వీరిరువురు కి వళ్ళంతా గాయాలైనట్లు వారు తెలిపారు.ఈ రెండు బల్లు ఎదురె దుగా ఢీకొని కొనటాన్ని చూసిన వారు వెంటనే 108 కి కాల్ చేశారు.దీంతో వారు హుటా హుటిని చేరుకొని వెంటనే రాజాం ప్రైవేట్ హాస్పటల్ కు తరలించారు. ఈ సంఘటన పై వంగర పోలీసులుకేసు నమోదు చేశారు.

సింగవరంలో పొలంబడి కార్యక్రమం

వ్యవసాయ అధికారి నిర్మల

విశాలాంధ్ర-డెంకాడ: మండల పరిధిలోని సింగవరం గ్రామంలో శుక్రవారం వ్యవసాయ అధికారి పీ నిర్మల అధ్యక్షతన వైయస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత వరి పంటలో మా మానిపండు తెగులు గుర్తించడం జరిగిందని దీని నివారణకు ప్రొపికోజల్ అనే మందును ఒక లీటర్ నీటికి ఒక మిల్లి మీటర్ మందులు కలిపి మధ్యాహ్నం రెండు గంటల తర్వాత పిచికారి చేయాలని తెలిపారు అలాగే కొన్నిచోట్ల వరి పంటలో ఆకుమూత పురుగు గుర్తించడం జరిగిందని దీని నివారణకు కార్బోహైడ్రేషన్ 50మి.లీ. మందును ఒక లీటర్ నీటికి రెండు గ్రాములు మందులు కలిపి పిచికారి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి రామకోటి పిట్ట అప్పారావు బమ్మిడి అప్పలనాయుడు ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారి సుజాత రైతులు పాల్గొన్నారు.

బిజెపి కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-గజపతినగరం: గజపతినగరం నియోజకవర్గ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు నడుకుదుటి ఈశ్వరరావు రిబ్బన్ కత్తిరించి శుక్రవారం ప్రారంభించారు ఈ కార్యాలయం జిల్లా ఉపాధ్యక్షులు దేవర ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో భారతీయ జనతా పార్టీ మరింత మరింత బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తున్నామని తెలిపారు అందులో భాగంగా గజపతినగరంలో నేడు బీజేపీ కార్యాలయం ప్రారంభించామని ఇకనుండి నియోజకవర్గంలో ని మండలాల్లో ఆయా మండల అధ్యక్షులు తో పార్టీ బలోపేతానికి బూత్ కమిటీలు శక్తి కేంద్రాలు ఏర్పాటు చేసి బూత్ లెవెల్ లోనే పార్టీ కోసం పనిచేస్తామని అన్నారు కార్యక్రమంలో బిజెపి నేతలు రెడ్డి పావని కుసుమంచి సుబ్బారావు బొబ్బిలి శ్రీను గండికోట శాంతి ఆరిశెట్టి ఏడుకొండలు ఇనుముల సింహాచలం మండపాక భారతి పాల్గొన్నారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్ పై దాడికి పాల్పడిన మరో వ్యక్తి అరెస్ట్ : సీఐ వెంకటరావు

విశాలాంధ్ర-విజయనగరం : విజయనగరం సర్వజన ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా విధులు నిర్వహిస్తున్న డా. సువర్ణ కుమార్ పై దాడికి పాల్పడిన మరో నిందితుడిని నవంబరు 3న అరెస్టు చేసి, రిమాండుకు తరలించినట్లు వన్ టౌన్ సిఐ బి.వెంకటరావు తెలిపారు. సర్వజన ఆసుపత్రిలో సర్జరీ చేస్తున్న డా. సువర్ణ కుమార్ వద్దకు చికిత్స నిమిత్తం లక్ష్మణ్ అనే వ్యక్తి, అతని స్నేహితులు వచ్చి, సర్జరీ చేస్తున్న వైద్యుడితో వాదనకు దిగి, దాడికి పాల్పడడంతో వైద్యుడు ఇచ్చిన ఫిర్యాదుపై వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో దాడికి పాల్పడిన మరో నిందితుడు విశాఖపట్నం రవీంద్ర నగర్ కు చెందిన ఎదువాక హరి కుమార్ ను అదుపులోకి తీసుకున్నట్లుగా వన్ టౌన్ సీఐ బి.వెంకటరావు తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సిఐ వెంకటరావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఎస్ఐ ఏ.నరేష్ ,సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రీయ గిరిజన వర్సిటీని సందర్శించిన ప్రథమ ఛాన్సలర్ మదన్ లాల్ మీనా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఇటీవల కేంద్ర ప్రభుత్వం చే మొట్టమొదటి ఛాన్సలర్ గా నియమించబడిన మదన్ లాల్ మీనా విశ్రాంత ఐఏఎస్, శుక్రవారం స్థానిక కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయాన్ని మొట్ట మొదటి సారి ఛాన్సలర్ హెూదాలో సందర్శించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ తేజస్వి కట్టిమని ఆయనకు పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి స్వాగతించారు. తొలుత యూనివర్సిటీ ఆవరణ లో మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొని అనంతరం విశ్వ విద్యాలయం లో వివిధ విభాగాలు, ప్రయోగశాలలు సందర్శించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాసన్ విశ్వవిద్యాలయ గురించి ఛాన్సలర్ కు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం తదుపరి విస్వవిద్యాలయా బోధనా సిబ్బందితో మాట్లాడి వారి బోధన, పరిశోధన, పరిపాలనా పరమైన వివిధ అంశాలను అడిగి తెలుకొని అధ్యాపకులు చేస్తున్న పరిశోధనలను అభినందించి మరింత ప్రగతిని సాధించడానికి కొన్ని సూచనలు చేశారు. అనంతరం చాన్సిల్లోర్ శ్రీ మదన్లాల్ మీనా విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి విద్యా ప్రగతి, ప్రస్తుతము విశ్వవిద్యాలయం లో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు, విద్యార్థులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను అడిగి తెలుసుకొని విశ్వవిద్యాలం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల పై సంతృప్తిని వ్యక్తం చేస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభి వృద్ధికి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమం లో విశ్వ విద్యాలయ డీన్లు ప్రో. శరత్ చంద్ర బాబు, ప్రో. జితేంద్ర మొంహన మిశ్ర, కంట్రోలర్ అఫ్ ఎక్సమినేషన్స్ ప్రో. కివాడే, వివిధ విభాగ అధిపతులు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర

చంద్రబాబుతోనే రాష్ట్రానికి నూతన భవిష్యత్తు

టిడిపి భవిష్యత్తుకు గ్యారెంటీ లో మాజీ ఎమ్మెల్యే నాయుడు

విశాలాంధ్ర - జామి: రాష్ట్రంలో ప్రస్తుతం రాక్షస పాలన కొనసాగు తుందని, ఈ పాలనలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గజపతి నగరం మాజీ ఎమ్మెల్యే డా. కె.ఏ.నా యుడు అన్నారు. మండలంలోని కుమరాం గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి భవిష్యత్ కు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే గ్రామంలోని అన్ని వీధుల్లో పర్యటిస్తూ ఇంటింటికి వెళ్లి అందరికీ తెలుగుదేశం పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. రాష్ట్రం అథోగతి పాలు అయిందని, రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు కావాలంటే కేవలం చంద్రబాబుకి మాత్రమే సాధ్యమని అన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు లాంటి మంచి వ్యక్తిపై అక్రమ కేసులు పెట్టి 53 రోజులు జైలు పాలు చేశారని అన్నారు. ఈ దుర్మార్గాల పాలనకు చరమగీతం త్వరలోనే ప్రజలు పాడు తారని అయినా తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు పోలిపల్లి స్వామి నాయుడు, ప్రధాన కార్యదర్శి ధనియాల పైడిరాజు ,సీనియర్ నేతలు సబ్బవరపు సత్యనారాయణ, ముకుంద శ్రీను, బండారు జగన్నాథం, మట్ట జనార్దన్, జాగరపు వేణు పాల్గొన్నారు.

పగడపుకు మన ప్రభుత్వంలో ప్రజాదరణ

విశాలాంధ్ర-గుర్ల: గుజ్జంగి వలస గ్రామంలో గత రెండు రోజులుగా గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం నిర్వహణ లో ప్రజాదరణ లభిస్తుంది.శుక్రవారం జిల్లా వైఎస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్కల పోట్నాయుడు, సన్యాసినాయుడు, జడ్పిటిసి శీర అప్పలనాయుడు,డి ఎల్ డి ఎ చైర్మన్ బెల్లాన బంగారునాయుడు, మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు జమ్ము స్వామి నాయుడు, సర్పంచ్ ప్రతినిధి రెడ్డి అప్పల నరసయ్య, ఎంపిటిసి అట్టాడ సంధ్య, అప్పలరాజు, వెంపడాపు సూర్య నారాయణ, అట్టాడ లక్ష్మునాయుడు ఇంటింటికి తిరుగుతూ వృద్ధులు మహిళలను పేరు పేరునా ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారని అన్నారు.అమ్మ ఒడి,వైయస్సార్ కాపు నేస్తం,ఆరోగ్యశ్రీ జగనన్న విద్యా దీవెన వసతి దీవెన వంటి సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పార్టీలకతీతంగా అందరికీ తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జగనన్నను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ వలెంటీర్లు, గృహ సారథులు, వివిధ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు,పాల్గొన్నారు.

అక్రమ మద్యం విక్రయాలపై నిఘా పెట్టాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: అక్రమ మద్యం విక్రయాలపై నిఘా పెట్టాలని కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సమన్వయ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్రమ మద్యం విక్రయాలపై నిఘా అధికం చేయాలన్నారు. ప్రధాన సరిహద్దు ప్రాంతాలు, ఇతర మార్గాల ద్వారా జిల్లాలో నాటు సారా, మద్యం ప్రవేశించే అవకాశం ఉందని, అటువంటి ప్రాంతాల పట్ల పర్యవేక్షణ పక్కాగా ఉండాలని ఆయన అన్నారు. బెల్లు షాపులు, ఇతర విధాలుగా విక్రయాల పైనా తనిఖీలు జరగాలన్నారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోవింద రావు, అదనపు పోలీసు సూపరింటెండెంట్ డా ఒ దిలీప్ కిరణ్, ఎక్సైజ్ డి ఎస్ పి సి మధుబాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చినబొండపల్లి, వెంకమ్మపేట గ్రామాల్లో

బాబు ష్యూరిటీ- భవిష్యత్తుగ్యారంటీ

విశాలాంధ్ర-పార్వతీపురం: మండ లంలోని చినబొండపల్లి, వెంకమ్మ పేట గ్రామాల్లో టీడీపీ నియోజక వర్గ ఇన్చార్జి బోనెల విజయచంద్ర, మాజీఎమ్మెల్యే ద్వారపు రెడ్డి జగదీశ్, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీ వులు ముఖ్య అతిథులుగా పాల్గొని బాబుష్యూరిటీ-భవిష్యత్ కు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధాన కూడలి వద్ద టిడిపి జెండాను ఆవిష్కరించారు.టీడీపీ ఇంచార్జి విజయ్ చంద్ర టీడీపీ మ్యానిఫెస్టోను వివరించారు. రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేందుకు కష్టపడి పనిచేయాలని కోరారు.అనంతరం వీధుల్లో ఇంటింటికి వెళ్లి బాబు ష్యూరిటీ కరపత్రాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో అరుకు పార్లమెంట్ ఉపాధ్యక్షులు , గొట్టపు వెంకటనాయుడు జిల్లాటీడీపీ కోఆర్డినేటర్లు బార్నాల సాంబయ్య, పారాపురపు సూర్యనారాయణ మం డల అధ్యక్ష కార్యదర్శులు బోనుదేవిచంద్రమౌళి,గొరజాన చంద్రమౌళి, పివిఎన్, రౌతు వేణుగోపాల్, గొంగాడ రామ్మూర్తి,వంగపండు శ్రీను, జాగాన రవి, భుసయ్య, జెడిపి శ్రీరాములు, పద్దే చంటి, రెడ్డి శివ,తదితర నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

కొయ్యల పేటలో బాబుతో షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లామక్కువ మండలం కొయ్యన్న పేట గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం 3:30 గం.లకు మక్కువ మండలం కొయ్యన పేట గ్రామంలో "బాబుతో షూరిటీ భవి ష్యత్ గ్యారెంటీ కార్యక్రమం చేసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీచేసే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అక్రమ అరెస్టును వివరించడం జరిగింది. ఈ సైకో జగన్ పాలన అవినీతి ఆరోపణలు కుట్రలతో నిండి ఉందండి నిజం ఎప్పటికైనా బయటికి వస్తది వచ్చే ఎలక్షన్లో జగన్ బుద్ధి చెప్పాలని సాలూరు ఇన్చార్జ్ గుమ్మడి సంధ్యారాణి ప్రజలకు వివరించారు బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ ఈ కార్యక్రమంలో సాలూరు నియోజకవర్గం ఇంచార్జ్ గుమ్మడి సంధ్యారాణి మక్కువ మండలం అధ్యక్షులు గల్ల వేణుగోపాలనాయుడు మామిడి ప్రసాద్ నాయుడు చింతల లెవిటి నాయుడు భూషణ్ రావు రౌతు రామారావు మవ్వ గోదావరి ప్రజాప్రతినిధులు టిడిపి కార్యకర్తలు కార్యక్రమం ప్రత్యేకతలు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించి అమలు చేస్తున్నదని నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు అన్నారు. ఈ మేరకు ఈరోజు వీటిజ్జుది భవనంలోనూ, రాజీవ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లోను జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఆయన సందర్శించారు. ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. మందులు పంపిణీ ఏ విధంగా జరుగుతుందో గమనించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ శ్రీరాముల నాయుడు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఆరోగ్య శిబిరాలకు వచ్చి వైద్య పరీక్షలు చేయించు కోవడంతో పాటు అవసరమైన వారికి శస్త్ర చికిత్సలకు రిఫర్ చేసే అవకాశం ఉందని అన్నారు. అనంతరం 25, 26 నెంబర్ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతినెల మూడో తేదీన ప్రత్యేక కార్యాచరణలో భాగంగా సచివాలయాల సందర్శనను చేపట్టారు.

సరస్‌కు అపూర్వ స్పందన

ఈ నెల 8 వరకు డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు

ఇప్పటివరకు రూ. 2.8 కోట్ల విక్రయం

డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి.

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అఖిలభారత డ్వాక్రా బజార్ (సరస్)కు విజయనగరంలో అపూర్వ స్పందన వ్యక్తమయ్యిందని డిఆర్డిఏ, వైకెపి ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.కళ్యాణ చక్రవర్తి అన్నారు. గత నెల 28న ఈ సరస్ను ప్రారంభించగా, ఇప్పటివరకు సుమారు రూ.2.8 కోట్ల విలువైన విక్రయాలు జరిగాయని తెలిపారు. సరస్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి మేరకు మన జిల్లాలో తొలిసారిగా ప్రభుత్వం ఈ సరస్ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇక్కడ మొత్తం 194 స్టాళ్లు ఏర్పాటు అయ్యాయని, 15 రాష్ట్రాలకు చెందిన సుమారు 45 స్టాళ్లు బయటి రాష్ట్రాలనుంచి రాగా, మిగిలిన స్టాళ్లలో అధికశాతం మన రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి వచ్చాయని తెలిపారు. మన జిల్లాకు చెందిన స్టాల్స్ ను కూడా ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఆయా ప్రాంతాల్లోని ప్రసిద్ధ ఉత్పత్తులు, వస్త్రాలు, తినుబండారాలు, హస్త కళలు, అలంకార వస్తువులను అక్కడి మహిళా సంఘాలు తీసుకువచ్చి విక్రయిస్తున్నాయని తెలిపారు. విజయనగరంలో ప్రదర్శన ఏర్పాటు చేయడానికి ఆయా సంఘాలు మొదట్లో అంతగా ఆసక్తి చూపలేదని, ఇక్కడ వచ్చిన ఆదరణను చూసి రావడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయని చెప్పారు. సరస్ లో కేవలం వస్తు ప్రదర్శన, విక్రయాలకే పరిమితం కాకుండా, సాయంత్రం 6 నుంచి 9 వరకు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామీణ నైపుణ్యానికి, హస్త కళలకు పెద్ద పీట వేస్తూ, వారి ఉత్పత్తులను ప్రోత్సహించడం, వాటికి ప్రాచుర్యం కల్పించడం ముఖ్య ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ సరస్ లను దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. మన జిల్లాలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) మార్గదర్శకత్వంలో, జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా డిఆర్డిఏ ద్వారా దీనిని ఏర్పాటు చేయడం జరిగిందని, సరస్‌కు హాజరైన వివిధ సంఘాల ప్రతినిధులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కొంతమంది పట్టణ ప్రముఖుల సహకారంతో వీరికి భోజన సదుపాయాన్ని కల్పించినట్లు తెలిపారు. సరస్ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వంతోపాటు, స్త్రీనిధి, మెప్మా, ఎస్‌బిఐ డిసిసిబి, కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంకు, ఆప్కో తదితర సంస్థలు సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో వెదురు ఉత్పత్తులు, వస్త్ర ఉత్పత్తులు, చీరలు, జ్యువెలరీ, హ్యాండ్లూమ్, హ్యాండీ క్రాఫ్ట్, బెడ్ షీట్స్, గృహాలంకరణ వస్తువులు, హ్యాండ్లూమ్స్, కుర్తాలు, రెడీమేడ్ దుస్తులు, ఆహారవస్తువులు, పచ్చళ్లు, మసాలా దినుసులు,

ఆయుర్వేద ఉత్పత్తులు, తినుబండారాలు, జ్యూట్ ఉత్పత్తులు, నాబార్డ్, మెప్మా, తెలంగాణా రాష్ట్ర ఉత్పత్తులు పోచంపల్లి, గద్వాల్ వస్త్రాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నెల8వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని, అప్పటి ఆదరణ బట్టి కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వివిధ రాష్ట్రాల ప్రసిద్ధ ఉత్పత్తుల్ని ఒకే చోట దొరకడం అపూర్వ అవకాశమని, ప్రతీఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని, సరస్‌ను సందర్శించాలని పిడి కల్యాణ చక్రవర్తి కోరారు. విలేకర్ల సమావేశంలో డిఆర్డిఏ ఏపిడి సావిత్రి, డిఐపిఆర్ఓ డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణుల విషయంలో పౌష్టికాహార లోపం లేకుండా చూడాలి

- ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

- ఎస్.కోట ఎరుకమ్మ పేరంటాలు కళ్యాణ మండపంలో జగతి సంస్థ ఆధ్వర్యంలో 73మందికి సామూహిక సీమంతాలు

విశాలాంధ్ర- శృంగవరపు కోట: గర్భిణుల విషయంలో పౌష్టికాహార లోపం లేకుం డా చూడాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు ఐసీడీఎస్ పీడీ, సూపర్ వైజర్లకు సూచించారు. ఎస్.కోట మండల కేంద్రంలోని గల ఎరుకమ్మ పేరంటాలు కళ్యాణ మండపంలో జగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన సామూహిక శ్రీమంతాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిండు గర్భిణుల విషయంలో పౌష్టిక ఆహార లోపం ఉండకూడదని భావించి తీసుకోవలసిన అన్ని జాగ్రత్తలు చేపట్టారన్నారు. ఇందుకు అంగన్వాడి కేంద్రాల ద్వారా తగిన ఏర్పాట్లు చేసి క్రమం తప్పకుండా వారికి పౌష్టికాహారం అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం గర్భిణీలకు ప్రత్యేక కిట్లు పంపిణీ చేయడం వీటిలో ఉండే పోషకాహారం ద్వారా పుట్టబోయే బిడ్డ పరిపూర్ణ వంతులుగా జన్మిస్తారన్నారు. నెలలు పూర్తి అయ్యే వరకు తగిన జాగ్రత్తలు పాటిస్తే తల్లి, బిడ్డ క్షేమంగా ఉంటారన్నారు. గర్భిణీలంతా సామాన్య ప్రసవమునకే ప్రాధాన్యత ఇచ్చి, ఇందుకోసం ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న ప్రత్యేక సేవలను వినియోగించుకోవాలని కోరారు. రక్తహీనత గర్భిణీలకు ఒక సవాల్‌గా మారిందని, దీనిని అధిగమించాల్సిన అవసరం ఉందన్నారు. వారం చిరుధాన్యాలతో లభించే పోషకాలపై మహిళలకు నిరంతరం అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బందిని కోరారు. మహిళల్లో హెచ్.బి శాతాన్ని క్రమం తప్పకుండా పరిశీలిస్తూ రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకోసం ఈ కార్యక్రమం ఏర్పాటుచేసిన జగతి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు ఎస్.కోట వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజుని, సంస్థ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో భాగముగా, 73మంది గర్భిణీ స్త్రీలకు పసుపు, కుంకుమలతో పాటుగా స్వీట్లు , ఫ్రూట్లు, గాజులు ఇచ్చి వారిని శ్రీమంతం జరిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి సండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, సంస్థ అధ్యక్షురాలు %o% వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, గౌరవాధ్యక్షురాలు %o% కొత్తవలస జెడ్పీటిసి నెక్కల శ్రీదేవి, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, రాష్ట్ర హింది అకాడమీ డైరెక్టర్ గుమ్మడి స్వాతిరత్నం, ఎల్.కోట వైస్ ఎం.పి.పి ఆవాల శ్యామల, వేపాడ సన్యాసి, ఎం.పి.టి.సిలు మోపాడ గౌరీశ్వరి, బొజంకి వెంకటలక్ష్మి, వాకాడ సింహాచలం, మజ్జి దేవి, బొడ్డేటి ఆదిలక్ష్మి, శ్రీదేవి, సన్యాసప్పడు, ఎస్.కోట-తలారి సర్పంచ్ అరుంధతి, వీరనారాయణం మాజీ ఎం.పి.టి.సి బోజంకి గోవింద, వశి మాజీ సర్పంచ్ వెంకటరావు, నాయకులు గంగరాజు, రమణ, ప్రసాద్, పొట్నూరు నాయుడు, సతీష్, కిషోర్ రాజు, ఐ.సి.డి.ఎస్ సిబ్బంది, పలువురు మహిళలు పాల్గొన్నారు.

సరస్‌కు అపూర్వ స్పందన

ఈనెల 8 వరకు డ్వాక్రా ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలు

ఇప్పటివరకు రూ. 2.8 కోట్ల విక్రయం

డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి

విశాలాంధ్ర-విజయనగరం: అఖిలభారత డ్వాక్రాబజార్ (సరస్)కు విజయనగరంలో అపూర్వ స్పందన వ్యక్తమయ్యిందని డిఆర్డిఏ, వైకెపి ప్రాజెక్టు డైరెక్టర్ ఎ.కళ్యాణ చక్రవర్తి అన్నారు. గత నెల 28న ఈ సరస్ను ప్రారంభించగా, ఇప్పటివరకు సుమారు రూ.2.8 కోట్ల విలువైన విక్రయాలు జరిగాయని తెలిపారు. సరస్ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి మేరకు మన జిల్లాలో తొలిసారిగా ప్రభుత్వం ఈ సరస్ను ఏర్పాటు చేసిందని తెలిపారు. ఇక్కడ మొత్తం 194 స్టాళ్లు ఏర్పాటు అయ్యాయని, 15 రాష్ట్రాలకు చెందిన సుమారు 45 స్టాళ్లు బయటి రాష్ట్రాలనుంచి రాగా, మిగిలిన స్టాళ్లలో అధికశాతం మన రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి వచ్చాయని తెలిపారు. మన జిల్లాకు చెందిన స్టాల్స్‌ను కూడా ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఆయా ప్రాంతాల్లోని ప్రసిద్ధ ఉత్పత్తులు, వస్త్రాలు, తినుబండారాలు, హస్త కళలు, అలంకార వస్తువులను అక్కడి మహిళా సంఘాలు తీసుకువచ్చి విక్రయిస్తున్నాయని తెలిపారు. విజయనగరంలో ప్రదర్శన ఏర్పాటు చేయడానికి ఆయా సంఘాలు మొదట్లో అంతగా ఆసక్తి చూపలేదని, ఇక్కడ వచ్చిన ఆదరణను చూసి రావడానికి సంసిద్ధత వ్యక్తం చేస్తున్నాయని చెప్పారు. సరస్‌లో కేవలం వస్తు ప్రదర్శన, విక్రయాలకే పరిమితం కాకుండా, సాయంత్రం 6 నుంచి 9 వరకు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామీణ నైపుణ్యానికి, హస్త కళలకు పెద్ద పీట వేస్తూ, వారి ఉత్పత్తులను ప్రోత్సహించడం, వాటికి ప్రాచుర్యం కల్పించడం ముఖ్య ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఈ సరస్‌లను దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరుగుతోందని చెప్పారు. మన జిల్లాలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థ (సెర్ప్) మార్గదర్శకత్వంలో, జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా డిఆర్డిఏ ద్వారా దీనిని ఏర్పాటు చేయడం జరిగిందని, సరస్‌కు హాజరైన వివిధ సంఘాల ప్రతినిధులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కొంతమంది పట్టణ ప్రముఖుల సహకారంతో వీరికి భోజన సదుపాయాన్ని కల్పించినట్లు తెలిపారు. సరస్ నిర్వహణకు కేంద్ర ప్రభుత్వంతోపాటు, స్త్రీనిధి, మెప్మా, ఎస్‌బిఐ డిసిసిబి, కెనరా బ్యాంకు, యూనియన్ బ్యాంకు, ఆప్కో తదితర సంస్థలు సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో వెదురు ఉత్పత్తులు, వస్త్ర ఉత్పత్తులు, చీరలు, జ్యువెలరీ, హ్యాండ్లూమ్, హ్యాండీ క్రాఫ్ట్, బెడ్ షీట్స్, గృహాలంకరణ వస్తువులు, హ్యాండ్లూమ్స్, కుర్తాలు, రెడీమేడ్ దుస్తులు, ఆహార వస్తువులు, పచ్చళ్లు, మసాలా దినుసులు, ఆయుర్వేద ఉత్పత్తులు, తినుబండారాలు, జ్యూట్ ఉత్పత్తులు, నాబార్డ్, మెప్మా, తెలంగాణా రాష్ట్ర ఉత్పత్తులు పోచంపల్లి, గద్వాల్ వస్త్రాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ నెల8వ తేదీ వరకు ఈ ప్రదర్శన కొనసాగుతుందని, అప్పటి ఆదరణ బట్టి కొనసాగింపుపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వివిధ రాష్ట్రాల ప్రసిద్ధ ఉత్పత్తుల్ని ఒకే చోట దొరకడం అపూర్వ అవకాశమని, ప్రతీఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని, సరస్‌ను సందర్శించాలని పిడి కల్యాణ చక్రవర్తి కోరారు. విలేకర్ల సమావేశంలో డిఆర్డిఏ ఏపిడి సావిత్రి, డిఐపిఆర్ఓ డి.రమేష్ పాల్గొన్నారు.

జగన్నాథ స్వామి రథ నిర్మాణ పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు శ్రీకారం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని దాసన్నపేట ప్రాంతంలో ప్రసిద్ధ దేవాలయం జగన్నాథ స్వామి రథ నిర్మాణ పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్పి పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శ్రీకారం చుట్టారు. శుక్రవారం దాసన్నపేట చేరుకున్న ఇరు నేతలకు దేవస్థానం అధికారులు, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. సన్నాయి వాయిద్యాలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో బలభద్ర, సుభద్ర సమేత జగన్నాథ స్వామి మూలవిరాట్లను దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు ఒనర్చారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న హోమంలో పూర్ణాహుతిని సమర్పించారు. అనంతరం రథ నిర్మాణ పనులకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో జగన్నాథ స్వామి రథయాత్రలో ప్రధానమైన రథాన్ని నిర్మించేందుకు దాతలు ముందుకు వచ్చారు. నా ఊరు విజయనగరం అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు 5 లక్షల రూపాయలు సేకరించిన నిధుల చెక్కును డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామికి అందజేశారు. ఆ చెక్కును దేవస్థాన అనువంశిక ధర్మకర్తలకు ఆయన అందజేశారు. అనంతరం రథనిర్మాణం పూర్తయ్యే విధంగా చూస్తామని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నా ఊరు విజయనగరం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యమున్న జగన్నాథ స్వామి రథయాత్రలో ప్రత్యేకమైన రథం పూర్వకాలంలో తయారైందని, అది శిథిలావస్థకు చేరుకోవడంతో మరల పునర్ నిర్మించేందుకు కృషి జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా తాము సేకరించిన ఐదు లక్షల నిధులను అందజేశామన్నారు. ఇతరులు కూడా మరింత మంది దాతలు ముందుకు వచ్చి రథనిర్మాణం పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. ప్రతి ఏటా రథయాత్ర జరుగుతుందన్నారు. అందుకు అవసరమైన రథం కూడా ప్రత్యేకత చాటుకునే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ సుధారాణి, రాష్ట్ర పరిశ్రమల అభివృద్ధి మండలి డైరెక్టర్ బంగారు నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు,స్థానిక కార్పొరేటర్ అల్లి నత్యకుమారి, జోనల్ ఇన్చార్జులు బొద్దాన అప్పారావు, బోడసింగి ఈశ్వరరావు, పొంతపల్లి గోపి,అల్లి శ్రీనివాసరావు,నా ఊరు విజయనగరం ప్రతినిధులు విశాలాక్షి, మంజు, సుధా తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత రైతు భరోసా నిధుల విడుదల

విశాలాంధ్ర-పాచిపెంట: ఈనెల 7వ తేదీన రెండవ దఫా రైతు భరోసా నిధులను రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాలలో జమ చేయనుందని దీనికి సంబంధించిన జాబితాలను రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించడం జరిగిందని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు తెలిపారు రాయి గుడ్డి వలస మరియు నాందేడ్ వలస గ్రామాలలో జరిగిన వ్యవసాయ సలహా మండలి సమావేశంలో మాట్లాడుతూ రైతు భరోసా అర్హుల మరియు అర్హత లేని రైతుల జాబితాలు రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించడం జరిగిందని రైతులు వెళ్లి పరిశీలన చేసుకోవాలని తెలిపారు అలాగే అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం 2023 ని పురస్కరించుకుని చిరుధాన్యాల సాగును అన్నిటికి మద్దతు ధర కల్పిస్తూ ప్రభుత్వమే చిరుధాన్యాలను కొనుగోలు చేయనుందని కావున రైతులు దళారులకు ఇవ్వవద్దని తెలిపారు క్వింటా రాగులకు 3846 రూపాయలు మద్దతు ధరగా ప్రకటించిందని తెలిపారు అలాగే సాలూరు మార్కెట్ యార్డ్ ద్వారా పత్తి కొనుగోలు జరగనుందని పొడవు పింజ పత్తి 7020 రూపాయలు పొట్టి పింజ పత్తికి 6020 రూపాయలు మద్దతు ధర తో ప్రభుత్వమే కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని గ్రామ శాతం ఎనిమిది శాతానికి మించకుండా చూసుకో వాలని తెలిపారు అలాగే ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలు క్వింటా గ్రేడ్ ఏ రకానికి 2203 రూపాయలు కామన్ రకానికి 2183 రూపాయలు ప్రకటించిందని తెలిపారు రైతులు రైతు భరోసా కేంద్రాలలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని సొంత వాహనాలతో తరలించుకునేందుకు తప్పనిసరిగా జిపిఎస్ వాహనానికి అమర్చుకుని వాహనాన్ని కూడా రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఏపీఎంఐపీ ద్వారా నీటి గొట్టాలు మరియు డ్రిప్ ఇస్తున్నారని కావలసిన రైతులు రైతు భరోసా కేంద్రాలలో నమోదు కోరారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు సాయి గణేష్ అనిల్ కుమార్ మరియు సలహా మండలి సభ్యులు పాల్గొన్నారు.

వైటిసిలో 9న జాబ్ మేళా

విశాలాంధ్ర-సీతంపేట: నవంబర్ 9న సీతంపేట వైటీసీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ పీవో కల్పన కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నెల్లూరు శ్రీసిటీలో క్యాడ్ బరీ చాక్లెట్ తయారు చేసే ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ అయిన మొండెలెజ్ ఇండియా లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అర్హతలు: ఇంటర్/డిగ్రీ (డ్రాపౌట్స్ వారు మాత్రమే అర్హులు.వయస్సు 18 నుండి 20 సంవత్సరాలలోపు ఉన్న స్త్రీలు, పురుషులు అర్హులు.అన్ని కులాలవారు ఈ ఇంటర్వ్యూలకు అర్హులు.ఉద్యోగాలకు ఎంపికైన వారు నెల్లూరు శ్రీసిటీలో పనిచేయాల్సి ఉంటుంది.నెలకు రూ 17,500/- వేతనం ఇవ్వబడును.ఆసక్తి కలవారు తమయొక్క పూర్తి ధ్రువపత్రాలతో నవంబర్ 9న ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు.పూర్తి వివరాలకు 9150015264 నంబరుకు సంప్రదించగలరు.

మన్యం జిల్లాలో దిశాయాప్ డౌన్ లోడ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహణ

డిజిపి, జిల్లాఎస్పీ ఆదేశాలనేపథ్యంలో పెద్దఎత్తున దిశాయాప్ డౌన్ లోడ్

విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం: మన్యం జిల్లాఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాఅంతటా శు క్రవారం దిశా యాప్ డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ అధికారులు పెద్ద ఎత్తున నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ స్ఫూర్తితో రాష్ట్ర డిజిపి ఆదేశాలమేరకు మహిళల భద్రతా మరియు రక్షణ ప్రాముఖ్యతగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న దిశా స్పెషల్ డ్రైవ్ కార్యక్రమును జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ శుక్రవారంనాడు నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది మరియు మహిళా పోలీసులతో కలిసి దిశా యాప్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, వారి స్టేషను పరిధిలోగల గ్రామాలు/ వార్డులు,ముఖ్యకూడళ్లు, విద్యా సంస్థలు,జనసంచారం ఎక్కువగా వున్న ప్రదేశాలు, ఎక్జిబిషన్, బస్టాండులు, రైల్వే స్టేషన్లు, హాస్పిటల్స్, పార్కు,సినిమాహాల్సుసందర్శించి ప్రజలు, మహిళలు, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం మహిళలపై లైంగిక వేధింపులు, అఘాయిత్యాలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేకంగా దిశ యాప్ తీసుకొచ్చిందని, ఆదిశ ఎస్ఓఎస్ యాప్ ప్రతిఒక్కరి ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లలో వుండాలని, ఆపద సమయాలలోఉపయోగించి పోలీస్ సహకారం పొందాలని వివరించి దిశా యాప్ నమోదును చేయించారు. దిశా యాప్ ప్రాధాన్యతను వివరించి, ఆపద సమయాలలో యాప్ వినియోగించి ఏవిధంగా రక్షణ పొందవచ్చో కూడా వివరించి, వారి మొబైల్ ఫోన్లలో దిశాయాప్ డౌన్లోడ్ మరియు రిజిస్ట్రేషన్ చేయించారు. అదేవిధంగా ఆదిశా యాప్ ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది మహిళలను పోలీసులు రక్షించారని వివరిస్తూ, ఇది మహిళలకు వజ్రాయుధం లాంటిదని తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో దిశా డిఎస్పి ఎస్.ఆర్. హర్షిత ,పాలకొండ డిఎస్పీ జీ.వి.కృష్ణా రావు , ఎస్సీ & ఎస్టీ డిఎస్పీ జి.మురళీధర్, జిల్లాలోని వివిధ పోలీసు స్టేషన్ల సిఐలు,ఎస్ఐలు, దిశ పోలీస్ సిబ్బంది,సాధారణపోలీస్ సిబ్బంది , సచివాలయ మహిళా పోలీసులు పాల్గొన్నారు.

నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష కు

881మంది హాజరు



విశాలాంధ్ర-కురుపాం: రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మ కంగా నిర్వహించిన స్టేట్ ఎడ్యుకేషన్ అచీవ్మెంట్ సర్వే/నేషనల్ అచీవ్మెంట్ సర్వే పరీక్ష కు మండలం లోని 21పాఠశాలలు కు చెందిన 3,6,9తరగతులు నుండి 881మంది హాజరయ్యారు. మండలం లో పలు పరీక్ష కేంద్రాలు ను మండల విద్యాశాఖాధికారి ఎన్.సత్యనారాయణ ,ఎం.ఇ.ఒ. బి.శ్రీనివాస్ సందర్భంలో పరిశీలించారు. పార్వతీ పురం ఐటిడిఎ పి.ఓ. సి.విష్ణుచరణ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈసందర్భంగా మండల విద్యాశాఖాధికారి సత్యనారాయణ మాట్లాడుతూ మూడో తరగతి 297మంది ,ఆరవ తరగతి 289మంది ,తొమ్మిదవతరగతి 295మంది మొత్తం 881మంది హాజరు కాగా పకడ్బందీగా పరీక్ష నిర్వహించామని తెలిపారు.

ఎన్నికల కార్యాచరణకు సర్వం సిద్ధం చేయాలి

రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి



విశాలాంధ్ర-పార్వతీపురం: సాధారణ ఎన్నికలు - 2024 నిర్వహణకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఎం.కె.మీనా అన్నారు. సాధారణ ఎన్నికలు - 2024 పై జిల్లా కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధానాధికారి మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించుటకు అవసరమగు అంశాలను పరిగణనలోకి తీసుకుని పక్కాగా ప్రణాళికలు తయారు చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు - 2024 నిర్వహణకు ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేశామన్నారు. జిల్లాలో నాలుగు శాసనసభ నియోజ కవర్గాలు ఉన్నాయన్నారు. 1031 పోలింగ్ కేంద్రాలు, 154 రూట్లు, 154 మంది సెక్టోరల్ అధికారులు, 154 మంది సెక్టోరల్ పోలీసు అధికారులు, 440 మంది మైక్రో అబ్జర్వర్లు, 1237 మంది ప్రిసైడింగ్ అధికారులు, 4948 మంది పోలింగ్ అధికారులు, 20 మంది నోడల్ అధికారులు అవసరమని గుర్తించామని, ఆ మేరకు అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని వివరించారు. 1750 మంది భద్రతా సిబ్బంది అవసరమని అంచనా వేశామని ఆయన చెప్పారు. 381 వాహనాలు ఉండా లని ప్రాథమికంగా అంచనా వేస్తున్నామని, ఆ మేరకు వాహ నాలు జిల్లాలో లభ్యం కాగలవని అన్నారు. సిబ్బంది శిక్షణా, ఎన్నికల సామగ్రి పంపిణీ, సామగ్రి స్వీకరణ, స్ట్రాంగ్ రూం, లెక్కింపు కేంద్రాలను ఒకే ప్రదేశంలో ఏర్పాటు చేయుటకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మద్యం, డ్రగ్స్ వంపిణీ, సరఫరా జరగకుండా పటిష్టంగా ఎన్ఫోర్స్మెంట్ చర్యలు చేపట్టామన్నారు. అంతర్ రాష్ట్ర సరిహద్దు 120 కిలో మీటర్ల మేర ఉందని, జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఉన్నాయని ఆయన అన్నారు. జిల్లాలో 190 మొబైల్ టవర్లు మంజూరయ్యాయని, నిర్మాణాలు ప్రారంభం అయి ఇప్పటికే దాదాపు 35 టవర్లు పని చేయడం ప్రారంభించాయని, మార్చి, ఏప్రిల్ నాటికి దాదాపు అన్ని టవర్లు పనిచేసే అవకాశం ఉందని తద్వారా కమ్యూనికేషన్ వ్యవస్థ బాగుంటుందని వివరించారు. అవసరం మేరకు రిపీటర్లను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జిల్లా రెవిన్యూ అధికారి జె వెంకట రావు, అదనపు పోలీసు సూపరింటెండెంట్ డా. ఓ దిలీప్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఎమ్మెల్యే జోగారావు



విశాలాంధ్ర-పార్వతీపురం/పార్వతీపురం టౌన్: రాష్ట్రంలో పనిచేస్తున్న అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్రమంత్రి మండలికి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలోని లోపాలను ఎత్తి చూపి, దిశానిర్దేశం చేసే జర్నలిస్టులు, వ్యక్తిగతంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి కష్టాలను గుర్తించిన ముఖ్యమంత్రి, వారికి కూడా సొంత ఇంటి భాగ్యాన్ని కల్పించేందుకు నిర్ణయించడం అభినందనీయమన్నారు. ఇప్పటికే వివిధ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్ మోహనరెడ్డి ప్రజాస్వామ్య మనుగడకు మూలస్థంభాలైన పాత్రికేయుల సంక్షేమానికి కూడా ప్రాధానత్య ఇచ్చి ఇళ్ళ స్థలాలకు ఆమోదం తెలిపినందుకు ఆయన హర్షం వ్యక్తం చేశారు.జర్నలిస్టులకు అభినందనలు తెలిపారు.